ప్రజాశక్తి

శనివారం 6 జనవరి 2024 8 పేజీలు





గుంటూరు పల్నాడు

భారంగా సేద్యం

- ఉమ్మడి జిల్లాలో మూడు లక్షల ఎకరాలు బీడు
- సాగు నుంచి దూరంఅవుతున్న రైతులు
- ఉపాధి కోల్పోతున్న కూలీలు
- వ్యవసాయరంగం సంక్షోభం-కార్మికులపై ప్రభావం భూ సమస్య, దాని ప్రాధాన్యతపై
- నేడు గుంటూరులో రాష్ట్ర సదస్సు



ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వ్యవసాయరంగం సంక్షోభం, వ్యవసాయ కార్మికులపై ప్రభావం, భూ సమస్య, దాని ప్రాధాన్యత అనే అంశంపై రాష్ట్ర సదస్సు శనివారం సిపిఎం జిల్లా కార్యాలయంలో జరగనుంది.స్థానిక బ్రాడీపేటలోని సిపిఎం కార్యాలయంలో ఉదయం 10.30 గంటలకు జరిగే సదస్సులో ఆల్ ఇండియా వ్యవసాయ కార్మిక సంఘం (ఎఐఎడబ్ల్యూయు) ఎ.విజయ రాఘవన్, అఖిల భారత కార్యదర్శి బి.వెంకట్, ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు తదితరులు ప్రసంగిస్తారు. ఈ సదస్సులో ప్రధానంగా వ్యవసాయంలో ఎదురవుతున్న ఆటుపోట్లు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చిస్తారు. ప్రస్తుతం ఉమ్మడి జిల్లాలో రైతులు,కౌలు రైతులు,వ్యవసాయ కార్మికులు పలుసమస్యలు ఎదుర్కొంటున్నారు. మిర్చి తప్ప మిగిలిన పంటలకు గిట్టుబాటు ధరలు లభించడంలేదు. వరి, పత్తి, మిర్చి, శనగ, అపరాలు,జొన్న, మొక్కజొన్న, పసుపు, సోయాబిన్ తదితర పంటలనుసాగు చేస్తున్నారు. పెట్టుబడులు పెరుగు తున్నాయి. ధరలు అమ్మబోతే అడవి, కొనబోతే కొరవి అన్న చందంగామారుతున్నాయి. రైతుల వద్ద ఉత్పత్తులు కొనుగోలు సమయంలో ధరలను గణనీయంగా తగ్గించడం, కొద్ది రోజుల తరువాత ధరలను పెంచడం పరిపాటిగా మారింది. ప్రభుత్వం ఏజెన్సీల ద్వారా ఉత్పత్తుల కొనుగోలులో పెద్ద ఎత్తున అక్రమాలు జరుగుతున్నాయి. ప్రభుత్వం ఆర్‌బికెల ద్వారా ఉత్పత్తులు విక్రయించినట్టు రికార్డులో నమోదు చేస్తున్నా క్షేత్రస్థాయిలో పరిస్థితులు అందుకు భిన్నంగా ఉంటున్నాయి. ధాన్యం రైతుల వద్ద కొనుగోలు సమయంలో పెద్ద ఎత్తున అక్రమాలు జరుగుతున్నాయి. రైతులే ఆర్‌బికేల ద్వారా విక్రయించినట్లు చూపించడం, రైతులకు అప్పటికప్పుడుమిల్లర్లు వారు నిర్ధేశించిన ధర రొక్కం రూపంలో చెల్లించడం తరువాత ఎంఎస్‌పి ధరకు విక్రయించినట్టుచూపి ఈసొమ్మును మిల్లర్లు తీసుకోవడం పరిపాటిగా మారింది. రికార్డులో రైతుల పేర్లు ఉంటాయి. ఆర్థిక లబ్ధిమాత్రం మిల్లర్లుపొందుతుంటారు. పత్తి కొనుగోలు కూడా సిసిఐ కేంద్రాలు నామమాత్రంగా మారాయి. దళారీలదే రాజ్యంగా కొనుగోలు సాగుతోంది. తేమ శాతం ఎక్కువగా ఉందని, నాణ్యత లేదనే వంకలుపెట్టి ఇళ్ల వద్దనే పత్తిని కొనుగోలు చేయడం పరిపాటింది. కానీ రైతులపేరున రికార్డు చేసి సిసిఐ అధికారులు, వ్యాపారులు కమిషన్లుపొందుతుంటారు. మిర్చి కూడా ఎక్కువగా మిర్చి యార్డుకు వస్తున్నా 40 శాతం వరకు సీజన్‌లో వ్యాపారులు కల్లాల్లోనే రొక్కం ప్రాతిపదికన కొనుగోలు చేస్తుంటారు. వ్యవసాయంలో గిట్టుబాటు ధరల లభించక ఎక్కువ మంది రైతులు సాగుకు దూరం అవుతున్నారు. అవకాశం ఉన్న వారు కౌలుకి

2లో



గుంటూరు అంగన్వాడీల సమ్మె శిబిరంలో మాట్లాడుతున్న జాతీయ కార్యదర్శి సింధూ

హక్కుల కోసం అంగన్‌వాడీల పోరాటం

అంగన్‌వాడీ యూనియన్ జాతీయ కార్యదర్శి సింధూ

ప్రజాశక్తి-గుంటూరు, పల్నాడు జిల్లా

పేద పిల్లలు, గర్భిణులు, బాలింతలకు సేవలు అందిస్తున్న అంగన్‌వాడీలకు దేశ వ్యాప్తంగా యూనిఫైడ్ సర్వీసు వర్తింప చేయాలని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఎ.ఆర్.సింధు అన్నారు. కనీస వేతనాలు, సౌకర్యాలు కల్పించటం బిక్ష కాదని, హక్కు అని పేర్కొన్నారు. అంగన్‌వాడీలు నిరవధిక సమ్మెలో భాగంగా గుంటూరు కలెక్టరేట్ ఎదుట సమ్మె శిబిరాన్ని శుక్రవారం సింధు, రాష్ట్ర అధ్యక్షురాలు బేబిరాణి, రాష్ట్ర కార్యదర్శి రోజా తదితరులు సందర్శించి ప్రసంగించారు. తొలుత విధుల్లోకి చేరకపోతే చర్యలు తీసుకుంటామని ప్రభుత్వ ప్రకటన కాపీలను దగ్ధం చేశారు. సింధు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

2లో



ఉత్తర్వుల కాపీ దగ్ధం చేస్తున్న రాష్ట్ర నాయకులు సింధూ, రోజా తదితరులు



నరసరావుపేటలో మాట్లాడుతున్న గుంటూరు మల్లేశ్వరి

నర్సరావుపేటలో లావుకు ఎర్రజెండా

- గుంటూరు లోక్‌సభకు వెళ్లాలని సూచన
- పల్నాడునేతలకు సిఎం నుంచి పిలుపు
- గోపిరెడ్డి, నంబూరు కొనసాగింపునకు ఓకే
- పొన్నూరు కిలారికే అవకాశం?

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

సార్వత్రిక ఎన్నికల నేపధ్యంలో అభ్యర్థుల ఎంపికకు వైసిపి అధిష్టానం వేగంగా అడు గులు వేస్తోంది. సంక్రాంతి లోపు సమన్వయ కర్తలను ఎంపిక చేయాలని భావిస్తున్నారు. ఈ మేరకు పల్నాడు జిల్లా నేతలకు సిఎం జగన్ నుంచి శుక్రవారం పిలుపు వచ్చింది. నర్సరావుపేట లావు శ్రీకృష్ణ దేవరాయులు, నర్సరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీని వాసరెడ్డి, పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు, గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి తదితరులు సిఎం జగన్‌ను కలిశారు. నర్సరావుపేట ఎంపిగా ఈ సారి అవకాశం ఇవ్వలేమని విజయవాడ లేదా గుంటూరు లోక్‌సభ నుంచి చేయాలని లేదంటే చిలకలూరిపేట ఎమ్మెల్యేగా వెళ్లాలని సూచించారని తెలిసింది. ఇందుకు ఆయన అంగీకరించలేదని సమాచారం. తాను పోటీ చేయదల్చుకుంటే నర్సరావుపేట లోక్‌సభ నుంచి పోటీ చేస్తానని స్పష్టం చేశారు. ఎంపి కృష్ణదేవరాయులతో పలువురు వైసిపి ఎమ్మెల్యేలకు అంతరాలు ఉండటంతో మార్పు అనివార్యంగా వైసిపి నేతలు చెబుతున్నారు. కృష్ణదేవరాయుల తోపాటు ఎమ్మెల్యేలు పిన్నెలి రామకృష్ణారెడ్డి, నంబూరు శంకరరావు, ఎమ్మెల్సీలు జంగా కృష్ణమూర్తి, మర్రి రాజశేఖర్ కూడా సిఎంను కలిశారు. నర్సరావుపేట నుంచి ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డికి మరో సారి పోటీ చేసేందుకు అవకాశం ఇచ్చారు. ఈ విషయాన్ని గోపిరెడ్డి శుక్రవారం రాత్రి సిఎం నివాసం వద్ద మీడియాకు తెలిపారు. విబేధాలను పక్కనబెట్టి అందరినీ కలుపుకొని వెళ్లాలని సిఎం సూచించినట్టు ఆయన తెలతిపారు. గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి మాత్రం పరోక్షంగా మరొకరిని ఎంపిక చేస్తున్నట్టు తెలిపారు. పెదకూరపాడు ఎమ్మెల్యే శంకరావు ను నర్సరావుపేట ఎంపిగా పోటీ చేయాలని కోరినట్టు తెలిసింది. ఇందుకు ఆయన విము ఖత వ్యక్తం చేసినట్టు సమాచారం. దీంతో ఆయనకు పెదకూరపాడు నుంచి పోటీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు తెలిసింది. దీంతో నర్సరావు పేట లోక్‌సభకు బిసి లేదా, ఆర్యవైశ్యులకు ఇవ్వాలని సిఎం జగన్ భావిస్తు న్నట్టు వైసిపి నేతల్లో ప్రచారం జరుగుతోంది. గుంటూరు ఎంపిగా పోటీకి లావు నిరాకరిస్తే ఇటీవల పార్టీలో చేరిన అంబటి తిరుపతి రాయుడ్ని

2లో



గుంటూరు సమ్మె శిబిరంలో పాల్గొన్న కార్మికులు, వివిధ పార్టీల నాయకులు

సమస్యలు పరిష్కరించకుంటే ప్రత్యక్ష పోరాటం

- మున్సిపల్ కార్మికుల సమ్మెకు మద్దతు తెలిపిన రాజకీయ పార్టీలు

ప్రజాశక్తి-గుంటూరు

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించని పక్షంలో రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీలన్నీ కలిసి ప్రత్యక్ష ఆందోళనకు పూనుకుంటా మని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ హెచ్చరించారు. గుంటూరు నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం వద్ద మున్సిపల్ కార్మికుల సమ్మె శిబిరాన్ని రామకృష్ణ, సిపియం, సిపిఐ నగర కార్యదర్శులు కె.నళినీకాంత్, కె.మాల్యాద్రి, జనసేన రాష్ట్ర కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు వివిధ సంఘాల నాయకులు పాల్గొని సంఘీభావం తెలిపారు. రామకృష్ణ మాట్లాడుతూ లక్షల మంది కార్మికులు రోడ్లపైకి వచ్చి పోరాడుతుంటే సమస్యలు పరిష్కరించాల్సిన ప్రభుత్వం ఎమ్మెల్యేలు, ఎంపిలు, మంత్రుల బదిలీల్లో తీరిక లేకుండా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిఎం

2లో



నరసరావుపేట సమ్మెలో పొర్లు దండాలతో నిరసన

రజనీకి ఓటమి ఖాయం : డాక్టర్ నిమ్మల శేషయ్య

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

అక్రమ విధానాలతో గుంటూరు పశ్చిమ నియోజకవర్గం అరంగ్రేటం చేసిన చేసిన మంత్రి విడదల రజనికి పశ్చిమ నియోజకవర్గ ఓటర్లు తగిన బుద్ధి చెప్పడం ఖాయమని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు డాక్టర్ నిమ్మల శేషయ్య పేర్కొన్నారు. శుక్రవారం గుజ్జనగుండ్ల సెంటర్లోని టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డాక్టర్ శేషయ్య మాట్లాడారు. ఓటరు నమోదులో ప్రభుత్వ అండదండలతో రజిని పశ్చిమ నియోజక వర్గ ఓటరుగా నమోదయిందని విమర్శించారు. గుంటూరు శ్యామల నగర్ లో అనుమతులు లేకుండానే భవనాన్ని నిర్మిస్తూ నిబంధనలకు పాతర వేసిందని ఆరోపించారు. నూతన సంవత్సరం రోజున కోడి కత్తి డ్రామాతో అమాయక యువకులను, వారి తల్లిదండ్రులను మానసికక్షోభకు గురిచేసిందన్నారు. రజినీకి విజ్ఞులైన, చైతన్యవంతులైన పశ్చిమ నియోజకవర్గం ఓటర్ల చేతిలో పరాజయం తప్పదని ఆయన హెచ్చరించారు. చిలకలూరిపేటలో రజనీతీరుతో స్థానిక ప్రజలే కాకుండా సొంత పార్టీ ఎంపీలు,ఎమ్మెల్సీలు స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు కూడా బెంబే లెత్తిపోయారన్నారు. ప్రజా చైతన్యానికి మారుపేరైన పశ్చిమ నియోజకవర్గంలో రజిని ఆటలు సాగవని డాక్టర్ నిమ్మల శేషయ్య పేర్కొన్నారు.



వైద్య ఆరోగ్యశాఖ క్యాలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో వైద్య ఆరోగ్య శాఖ అందుబాటులోకి తెచ్చిన మౌలిక సదుపాయాలు, అధునాతన వైద్య సేవల విషయంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సంతప్తి ని వ్యక్తం చేశారని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజినీ అన్నారు. యుపిహెచ్ సి లో సేవన్నింటినీ పొందుపరుస్తూ 2024 సంవత్సరం టేబుల్ క్యాలెండర్ ను రూపొందించడం అభినందనీయమన్నారు. శుక్రవారం నాడు ఆమె గుంటూరు జడ్పీ ప్రాంగణంలోని ఆర్ అండ్ బి అతిథి గహంలో క్యాలెండర్ ను ఆవిష్కరించారు. వైద్య ఆరోగ్యశాఖ స్టేట్ నోడల్ ఆఫీసర్ జె.విజయలక్ష్మి, నగర పాలక సంస్థ కమిషనర్ చేకూరి కీర్తి తదితరులు పాల్గొన్నారు.



కోర్టు ఎదుట సిఐటియు నాయకులు

ప్రజాసంఘాల నాయకులపై కేసు కొట్టివేత

ప్రజాశక్తి-గుంటూరు : అంగన్‌వాడీ సమస్యలు పరిష్కరించాలని 2015లో విజయవాడలోని సిఎం క్యాంపు ఆఫీసు వద్ద ధర్నా చేశారని, అప్పటి టిడిపి ప్రభుత్వం అంగన్‌వాడీలను, వారికి మద్దతు తెలిపిన ప్రజా సంఘాల నాయకులపై మోపిన అక్రమ కేసును శుక్రవారం విజయవాడ 3వ అదనపు ఎంఎం న్యాయస్థానం కొట్టివేసింది. ఈ కేసులో వివిధ జిల్లాలకు చెందిన నాయకులు ఉండగా గుంటూరు నుండి సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దండా లక్ష్మీనారాయణ, వై.నేతాజి, సిఐటియు తూర్పు నగర కమిటీ కార్యదర్శి కె.శ్రీనివాసరావు, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.శివాజీ, జిల్లా కార్యదర్శి ఎం.భాగ్యరాజు ఉన్నారు.

నర్సరావుపేటలో లావుకు ఎర్రజెండా

(మొదటిపేజీ తరువాయి)

పోటీలో ఉంచాలని సిఎం జగన్ భావిస్తున్నారు.

పొన్నూరు కిలారికే అవకాశం?

పొన్నూరు ఎమ్మెల్యే కిలారి రోశయ్యకు మరో అవకాశం ఇస్తారని తెలిసింది. పలు తర్జన భర్జనల మధ్య ఆయనకు పోటీ చేసేందుకు పార్టీ అధిష్టానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు సమాచారం. పార్టీ నాయకలతో ఉన్న విబేధాలను సరిచేసుకోవాలని సూచించారు. ఇప్పటి వరకు పొన్నూరుకు అనేక మంది పేర్లను పరిశీలించినా ఎవ్వరూ ముందుకు రాకపోవడంతో రోశయ్యకే అవకాశం కల్పించారు.

హక్కుల కోసం అంగన్‌వాడీల పోరాటం

(మొదటిపేజీ తరువాయి)

ఒక్కరోజు సమయం కేటాయిస్తే కార్మికుల సమస్య పరిష్కరించవచ్చన్నారు. కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ పెద్ద సంఖ్యలో మహిళా కార్మికులు రోడ్లపై కూర్చుంటే వైసిపి మహిళా ఐసిడిఎస్‌కు తగిన బడ్జెట్ కేటాయింపులు చేయకుండా ఈ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నాయని విమర్శించారు. పోషణ్ అభియాన్‌కూ బడ్జెట్ తగ్గించారన్నారు. పేదల డబ్బును కార్పొరేట్లకు అప్పగిస్తూ పేదల పథకాలకు నిధులు కుదిస్తున్నారని విమర్శించారు. సుప్రీం కోర్టు అంగన్‌వాడీలకు గ్రాట్యుటీ ఇవ్వాలని తీర్పునిస్తే ప్రభుత్వాలు అమలు చేయట్లేదన్నారు. బీహార్, హర్యానా, మహారాష్ట్రలో అంగన్‌వాడీల పోరాటాల స్ఫూర్తితో సమస్యలు పరిష్కరించుకునే వరకూ ఎపిలోనూ అంగన్‌వాడీలు పోరాడాలని పిలుపునిచ్చారు. బీహార్ సమ్మె సందర్భంగా 18వేల మందిని విధుల నుండి తొలగించినా సమ్మె విరమించకుండా ముందుకు సాగారని అన్నారు.ప్రతి ఏటా దేశంలో 75 లక్షల మంది పిల్లలు మరణిస్తున్నారని, మహిళలు, పిల్లల్లో రక్త హీనత ఎక్కువగా ఉందన్నారు. ఈ క్రమంలో ఐసిడిఎస్‌కు బడ్జెట్ పెంచి, బలోపేతం చేయకుండా మరింత నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర అధ్యక్షురాలు బేబిరాణి మాట్లాడుతూ రాష్ట్రంలో అంగన్‌వాడీల సమ్మె విజయవంతంగా కొనసాగుంతుందన్నారు. ప్రభుత్వం మొండి వైఖరి విడనాడి ప్రధాన సమస్యలైనా వేతనాల పెంపు, గ్రాట్యుటీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించే వరకూ సమ్మె కొనసాగుతుందని స్పష్టం చేశారు. యూనియన్ నగర కార్యదర్శి టి.రాధ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి దీప్తి మనోజ, పొన్నూరు సిఐటియు నాయకులు ఎన్.రమేష్, రైతు కూలీ సంఘం నాయకులు ఎన్.బ్రహ్మయ్య, అఖిల భారత దళిత గిరిజన సంక్షేమ సంఘం అధ్యక్షులు గంటా ప్రభుదాస్, పిడిఎం జిల్లా కన్వీనర్ డి.సుధాకర్, బీమ్ సేన్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.నీలాంబరం, ఆర్‌పిఐ రాష్ట్ర కార్యదర్శి వి.ముత్తయ్య, న్యాయవాది శిఖా సురేష్, పికెఎస్ నగర కార్యదర్శి ఎన్.పోతురాజు, బిపి మండల్ స్టడీ సర్కిల్ తోట కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా :న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని అంగన్వాడీలు 25 రోజుల నుండి సమ్మె చేస్తున్నా ప్రభుత్వం ఏమాత్రం చలనం లేకుండా వ్యవహరిస్తుందని ఏపి రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏపూరి గోపాలరావు ప్రభుత్వం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట స్థానిక గాంధీ పార్క్ ధర్నా చౌక్‌లో అంగన్వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం 25 రోజుకు చేరుకుంది. కళ్లు, చెవులు ఉండి సమస్యలు చూడలేని వినలేని చెవిటి ప్రభుత్వం అంటూ కళ్లు చెవులు



సాంఘీభావం తెలిపిన సిపిఎం జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్ తదితర నాయకులు

మూసి వినూత్న నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గోపాలరావు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న అంగన్వాడీల సమ్మెను రాష్ట్ర ప్రభుత్వం చులకనగా తీసుకుందని భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ అధికారిక అనధికారిక కార్యక్రమాలలో సైతం అంగన్వాడీల పాత్ర కీలకమని అయినప్పటికీ సరైన వేతనాలు చెల్లింపులు అంగన్వాడీల పట్ల ప్రభుత్వం చూపటం దుర్మార్గమన్నారు. నెల రోజుల ముందు ప్రభుత్వానికి సమ్మె నోటీసు ఇచ్చి వేతనం పోగొట్టుకొని సమ్మె చేస్తున్నా అంగన్వాడీలపై బెదిరింపు ద్వారా నవల అవలంబిస్తున్న అధికారులు తీర్పు వ్యతిరేకంగా కూడా పోరాటం చేస్తామని హెచ్చరించారు. త్వరలో ఎన్నికల రానున్న నేపథ్యంలో కూడా ప్రభుత్వం ఇలా నిరంకుశంగా వ్యవహరిస్తే మళ్లీ అధికారంలోకి వస్తే ఇచ్చే వేతనాల్లో కోత విధించే అవకాశం కూడా ఉందని ఐసిడిఎస్ కు నిధులు తగ్గించి పథకాన్ని ఖూనీ చేసే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయన ప్రస్తుతం నిరాహార దీక్షల ప్రారంభమయ్యాయని ఆమరణ నిరాహార దీక్షల వరకు తీసుకెళ్లకుండా అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. టిడిపి నరసరావుపేట నియోజకవర్గం డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యల పరిష్కారానికి టిడిపి ప్రభుత్వం కట్టుబడి ఉందని అధికారంలోకి రాగానే అంగన్వాడిలా సమస్యలు పరిష్కరిస్తామని కుప్పం బహిరంగ సభలో చంద్రబాబు నాయుడు ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. పారా లక్ష్మయ్య ఐఎఎస్ అకాడమీ చైర్మన్ పారా లక్ష్మయ్య అంగన్వాడీల సమ్మెకు సంఫీుభావం తెలిపారు. యూనియన్ (సిఐటియు)జిల్లా అధ్యక్షురాలు కెపి.మెటిల్డా దేవి, ప్రధాన కార్యదర్శి గుంటూరు మల్లేశ్వరి,నాయకులు శోభారాణి తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో నిర్మల కవిత మాధవి సాయి శ్రీదేవి లూధియా తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించకుంటే ప్రత్యక్ష పోరాటం

(మొదటిపేజీ తరువాయి)

ప్రతినిధులు పట్టించుకోవట్లేదన్నారు. సిపియం నగర కార్యదర్శి నళినీకాంత్ మాట్లాడుతూ కోవిడ్ సమయంలో మున్సిపల్ కార్మికులకు లక్ష జీతం ఇచ్చినా తక్కువే అని చెప్పిన జగన్మోహన్‌రెడ్డి కనీస వేతనాలు ఎందుకు ఇవ్వట్లేదని ప్రశ్నించారు. పెరిగిన ధరల నేపథ్యంలో చాలీ చాలని వేతనాలతో ఎలా బ్రతకాలని ప్రశ్నించారు. కార్యక్రమంలో ఎఐటియుసి రాష్ట్ర గౌరవాధ్యక్షులు వి.రాధాకృష్ణమూర్తి, జిల్లా అధ్యక్షులు ఆకిటి అరుణ్‌కుమార్, ది గుంటూరు జిల్లా మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి బి.ముత్యాలరావు, తదితరులు ప్రసంగించారు.

ప్రజాశక్తి - నరసరావుపేట : నరసరావుపేటలో మున్సిపల్ కార్మికుల నిరోధిక సమ్మె శుక్రవారం ఒక 11వ రోజుకు చేరింది. ప్రభుత్వం ఇకనైనా కళ్ళు తెరిచి తమ డిమాండ్లు పరిష్కరించాలని మున్సిపల్ కార్మికులు కోరారు. ఈ సమ్మెలో మున్సిపల్ కార్మికులందరూ పొర్లు దండాలు పెట్టి ప్రభుత్వానికి నిరసన తెలియజేశారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఏ సాల్మన్ మాట్లాడుతూ హక్కుల కోసం పోరాడుతున్న సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి స్థానిక ఎమ్మెల్యే అనేక రకాలుగా ప్రయత్నిస్తున్నాడని ఎన్ని అడ్డంకులు గురిచేసిన సమ్మెను కొనసాగిస్తామని తెలియజేశారు. న్యాయమైన డిమాండ్లు పరిష్కారం చేయమని రాష్ట్ర నాయకత్వం ఇప్పటికే రెండుసార్లు చర్చలు జరిపారని, డిమాండ్లు పరిష్కరించకుండా కాలయాపన చేస్తున్నార న్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం మా డిమాండ్లను పరిష్కరించే విధంగా లేదని, ఎన్నో సంవత్సరాలుగా కాంట్రాక్ట్,అవుట్సోర్సింగ్ ఉద్యోగులు శ్రమదోపిడికి గురవుతున్నారని, మేము అధికారంలోకి వచ్చాక కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ అనే తేడా లేకుండా అందరిని పర్మినెంట్ చేస్తామని ముఖ్యమంత్రి చెప్పారని ఇప్పటికి హామీ నెరవేర్చలేదని చెప్పారు. కరోనా టైంలో ఫ్రంట్ లైన్ వారియర్స్ అని చెప్పిన ఈ ప్రభుత్వం, మా డిమాండ్లు పరిష్కరించకపోవడం తగదు అన్నారు. మాటల్లో సామాజిక న్యాయం అని చెప్పే ఈ ప్రభుత్వం మున్సిపల్ కార్మికులుగా పనిచేసేది ఎక్కువగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలేనని వారికి న్యాయం చేయకపోవడం సామాజిక న్యాయం ఎలా అవుతుందని ప్రశ్నించారు. ఈ సమ్మెలో సిపిఎం పలనాడు జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటూరు విజయకుమార్, నరసరావుపేట టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ అరవింద్ బాబు కార్మికులకు సంఘీభావం తెలియజేశారు. నరసరావుపేట మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు టి. మల్లయ్య, నరసరావుపేట మున్సిపల్ వర్కర్స్ కార్యదర్శి డి.యోహాను,విజయకుమార్, నవీన్,కె. ప్రసాద్, దీనమ్మ, మల్లయ్య,పి. ఏసు పాల్గొన్నారు.

స్ట్రాంగ్ రూముల్లో అనవసర వస్తువులు తొలగించాలి

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలోని ఖజనా కార్యాలయల్లోని స్ట్రాంగ్ రూములలో ప్రభుత్వ శాఖలు భద్రత పరిచిన వస్తువులను పరిశీలించి అవసరం లేని వస్తువులను తక్షణమే తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా సంయుక్త కలెక్టర్ జి రాజకుమారి అధికారులను ఆదేశించారు. శుక్రవారం జెడ్పీ సమావేశ మందిరంలో ఖజనా కార్యాలయాల్లో స్ట్రాంగ్ రూములలో భద్రపరచిన వస్తువుల సమీక్ష, తనిఖీ, డిస్పోజల్, రిటెక్షన్ పై జిల్లా స్థాయి కమిటీ సమీక్షా సమావేశం జేసీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ జిల్లా ఖజనా కార్యాలయం, సబ్ ట్రెజరీలలోని స్ట్రాంగ్ రూములు చాలా సంవత్సరాలుగా ప్రభుత్వ శాఖలు నిల్వ ఉంచిన వస్తువులతో నిండిపోయాయన్నారు. రానున్న సాధరణ సార్వత్రిక ఎన్నికల నేపధ్యంలో ఎలక్షన్ మెటిరీయల్ నిల్వ చేయటానికి స్ట్రాంగ్ రూములు స్థలభావం ఏర్పడతుందని, ప్రస్తుతం స్ట్రాంగ్ రూములోని అవసరం లేని వస్తువులను సంబంధిత శాఖలు తొలగించేలా పర్యవేక్షణ చేయటానికి జిల్లా స్థాయిలో ప్రత్యేకంగా కమిటీని ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ట్రెజరరీ శాఖ ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. జిల్లా ట్రెజరీలో, సబ్ ట్రెజరీలలో భద్రపర్చిన వస్తువులను శాఖల వారీగా వివరాలు ఇప్పటికే



మాట్లాడుతున్న జేసీ రాజకుమారి

అందించటం జరిగిందని, వీటిలో తిరిగి తీసుకునేవి, డిస్పోజల్ చేసేవి, భద్రపర్చాల్సిన వాటి వివరాలను జనవరి 10వ తేది నాటికి అందిస్తే జిల్లా స్థాయి కమిటీ పరిశీలించి ఉత్తర్వులు జారీ చేస్తుందన్నారు ఈ ప్రక్రియ జనవరి 27 నాటికి పూర్తి చేయాల్సి ఉందని, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల పాటిస్తూ జిల్లా స్థాయి అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు.సమావేశంలో జిల్లా స్థాయి కమిటీ కన్వినర్, జిల్లా ఖజనా శాఖ ఉప సంచాలకులు రాజగోపాల్, జిల్లా కోర్టు పరిపాలన అధికారి సూరిబాబు, జిల్లా రిజిస్ట్రార్ (స్టాంప్స్ మరియు రిజిస్ట్రేషన్స్) శైలజ, దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ చంద్రశేఖరరెడ్డి, డిఇఒ శైలజ తదితరులు పాల్గొన్నారు.

భారంగా సేద్యం

(మొదటిపేజీ తరువాయి)


ఇవ్వడం, లేదంటే రియల్ ఎస్టేట్‌కు వినియోగించడం, అదీ కాదంటే భూములను అమ్ముకోవడానికి సిద్ధపడుతున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో మొత్త15 లక్షల ఎకరాల సాగు భూమిఉండగా గత ఖరీఫ్ సీజన్‌లో మూడున్నర లక్షల ఎకరాలు భూమి ఖాళీగా ఉంది. దీని వల్ల ఎంతో మంది వ్యవసాయ కార్మికులకు ఉపాధి లేకుండాపోయింది. మరో వైపు కౌలు రైతులకు కూడా వ్యవసాయం ఏమాత్రం గిట్టుబాటు కావడం లేదు.కౌలు ధరలు పెరుగుతున్నాయి. ప్రభుత్వం నుంచి తగిన చేయూత కొరవడింది. రైతు భరోసా కౌలు రైతులందరీకి దక్కదు. రుణాలు అందవు. కౌలు రైతులు కూడా తీవ్ర సంక్షోభంలో ఉన్నారు. జిల్లాలో గత 10 ఏళ్లలో దాదాపు లక్షన్నర ఎకరాల భూమిని వ్యవసాయంనుంచి వ్యవసాయేతర రంగాలకు మళ్లించారు. రాజధాని అమరావతిలో ప్రభుత్వ, ప్రైవేటుభూముల్లో వ్యవసాయం ఉపసంహరించుకోవడం వల్ల 40 వేల ఎకరాల్లో పంటలు లేకుండాపోయాయి. ఇందువల్ల 22వేల మంది వ్యవసాయ కార్మికులకు ఉపాధిలేకుండాపోయింది. వీరికి ప్రభుత్వం రూ.2500 చొప్పున పింఛన్లు ఇస్తున్నా వారికి పనులు లేక చాలా మంది ఇతర ప్రాంతాలకు వలస వెళ్లాల్సిన పరిస్థితిఏర్పడింది. జిల్లాలో మిర్చికోతలు, పత్తి తీతలకు గతంలో ఇతర జిల్లాల నుంచి కూలీలువచ్చే వారు.ఇప్పుడు వారి సంఖ్య గణనీయంగా తగ్గింది.

మంగళగిరి చేనేతకు మలుపు

ఒన్ డిస్ట్రిక్ ఒన్ ప్రొడక్ట్ జాతీయ స్పెషల్ అవార్డు అందుకున్న జిల్లా కలెక్టర్
కలెక్టర్‌ను సత్కరించిన అప్పిరెడ్డి, గిరి, నూరి, చిరంజీవి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

జిల్లాలోని మంగళగిరి చేనేత చీరలు, ఫ్యాబ్రిక్స్‌కు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రతిష్టాత్మకమైన ఒన్ డిస్ట్రిక్ ఒన్ ప్రోడక్ట్ జాతీయ స్పెషల్ మెన్షన్ అవార్డును అందుకున్న జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డిని ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి, ఎమ్మెల్యే మద్దాళి గిరి, ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి, తూర్పు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ నూరి ఫాతిమా శుక్రవారం కలెక్టరేట్‌లో ఘనంగా సత్కరించారు. ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ అత్యంత నాణ్యత, అత్యుత్తమ మన్నికకే కాక మన సంస్కృ సంప్రదాయాలకు మంగళగిరి చేనేత వస్త్రాలు చక్కని చిహ్నాలని వ్యాఖ్యానించారు. అందుకే వైయస్ జగన్ ముఖ్యమంత్రిగా పాలనా పగ్గాలు చేపట్టిన తొలి నాళ్ళలోనే చేనేతకు చేయూత అందించారని తెలిపారు. ఫలితంగా నేతన్నలు సంక్షేమ బాటలో మరింత నాణ్యమైన వస్త్రాలు తయారు చేసేందుకు మార్గం సుగమమైందని పేర్కొన్నారు. అలా ఉత్పత్తి అయిన వస్త్రాల అమ్మకాల కోసం గుంటూరు రైల్వేస్టేషన్లో ప్రత్యేక స్టాల్ ఏర్పాటు చేయటంతో పాటు, ప్రతి సోమవారం జిల్లా కేంద్రం కలెక్టరేట్‌లో జరిగే స్పందన కార్యక్రమంలో కూడ వస్త్రాల విక్రయాల కౌంటర్ ఏర్పాటు చేసి విస్తృతస్థాయిలో మార్కెటింగ్ సౌకర్యం కల్పించటానికి జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ కనబరిచారని ప్రశంసించారు. తద్వారా జాతీయ స్థాయిలో మంగళగిరి చేనేతకు, గుంటూరు జిల్లాకు సముచిత స్థానం తెచ్చిన జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డిని ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.



9 నుండి జన్‌భాగిదారి

జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు

విజయవాడలోని స్వరాజ్ మైదాన్ వద్ద 125 అడుగుల డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని జనవరి 19న ఆవిష్కరించే కార్యక్రమాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన విధంగా జనవరి 9 నుండి 18వ తేది వరకు జన్‌భాగిదారి కార్యక్రమం క్రింద జిల్లాలో చేపట్టవలసిన కార్యక్రమాలు విజయవంతం అయ్యేటట్లు అధికారులు సమన్వయంతో కషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి కోరారు. శుక్రవారం కలెక్టర్ ఛాంబర్‌లో జన్‌భాగిదారి కార్యక్రమాలపై అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జగన్ భాగిదారి నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం జిల్లా స్థాయి కమిటీ ఏర్పాటు చేసిందని, కలెక్టర్ ఛైర్మన్‌గా, జేసీ మెంబర్ కన్వీనర్‌గా వివిధ శాఖల అధికారులు మెంబర్లుగా ఉంటారన్నారు. 9-18వ తేదీ వరకూ స్కూల్ విద్యార్థులకు డ్రాయింగ్ , వ్యాసరచన , క్విజ్ , చర్చాగోష్టి కార్యక్రమాలపై పోటీలు, గ్రామాల్లో, పట్టణాల్లోని అంబేడ్కర్ విగ్రహాల వద్ద సుందరీకరణ పనులు చేపట్టి విగ్రహానికి పూలమాలలు వేయడం, ప్రజలతో రాజ్యాంగ ప్రియాంబల్ ప్రతిజ్ఞ చేయించడం చేపట్టాలన్నారు. జిల్లా స్థాయిలో అంబేద్కర్ జీవిత చరిత్రపై ఫోటో ఎగ్జిబిషన్, సాంస్కృతిక కార్యక్రమాలు , రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. సామాజిక న్యాయం అంశంపై భారీఎత్తున మానవహారాలు, రేడియో, ఎఫ్.ఎం ఛానల్ , వీడియో బ్రాడ్ కాస్టింగ్ , సామాజిక మాధ్యమాల ద్వారా ప్రచారం, ముఖ్యకూడళ్లలో హెూర్డింగ్స్ ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో డీఆర్డీఏ, మెప్మా ప్రాజెక్టర్ డైరెక్టర్లు హరిహరనాథ్ , వెంకటనారాయణ, డీడీ సాంఘిక సంక్షేమ శాఖ మధుసూధన రావు, డిఈఓ శైలజ, నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ కే.లక్ష్మీశివజ్యోతి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్



మిర్చి నిల్వలు

	బ్యాగులు
మిర్చి దిగుమతి	: 42,502
మిర్చి ఎగుమతి	: 45,624
మిర్చి నిల్వ	: 32,626

మిర్చి ధరలు

	రూపాయలలో
334	9,500 - 21,000
నెం.5	11,000 - 17,000
273	10,500 - 15,000
341	9,500 - 21,000
	నాన్ ఎసి
తేజ	9,000 - 23,000
బడిగి	10,000 - 23,000
దేవనూరు డీలక్స్	10,000 - 21,000
తాలుకాయలు	5,000 - 14,000
	ఎసి
334	13,000 - 20,000
341	11,000 - 17,500
తేజ	10,500 - 21,500
బడిగి	14,000 - 19,500
దేవనూరు డీలక్స్	14,000-18,000
తాలుకాయలు	5,000 -13,000

కార్ యాక్సిడెంట్ కేసులో డ్రైవర్ అరెస్ట్

ప్రజాశక్తి తెనాలి

నిర్లక్ష్యంగా కారు నడిపి ఒకరి మృతికి కారణమైన కారు డ్రైవర్ను రూరల్ పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం ఈనెల మూడవ తేదీ రాత్రి చేబ్రోలు మండలం శేకూరు పాలెంకు చెందిన ఎన్ బాబురావును ద్విచక్ర వాహనంపై వెళుతుండగా అతివేగంగా వెళుతున్న కారు డివిసి హాస్పిటల్ వద్ద ఢీకొంది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన బాబురావు చికిత్స పొందుతూ మతి చెందాడు. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు చిలకలూరిపేట సమీపంలోని గణపవరంకు చెందిన వెంకట నాగ అజయ్ నిందితుడిగా గుర్తించి అరెస్ట్ చేశారు.

యువతి ఆత్మహత్య

ప్రజాశక్తి తెనాలి

పట్టణంలో యువతి బలవన్మరణానికి పాల్పడిన ఘటనపై పట్టణ త్రీ టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం స్థానిక సుల్తానాబాద్ కి చెందిన కుంచాల స్వాతి (24) ఎం.ఫార్మసి చదివింది. తల్లిదండ్రులు వివాహ ప్రయత్నాలు చేస్తుండగా, తనకు ఇష్టం లేకుండా పెళ్లి ప్రయత్నాలు చేస్తున్నారని ఆమె ఇంట్లో ఉరివేసుకుని శుక్రవారం ఆత్మహత్యకు పాల్పడింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేస్తున్నారు.

ఆటో బోల్తా : ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి -సత్తెనపల్లి రూరల్ :ఆటో అదుపు తప్పి బోల్తా పడిన ఘటన ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ సంఘటన సత్తెనపల్లి మండలం రెంటపాళ్ల సమీపంలో శుక్రవారం జరిగింది. ఈ ప్రమాదంలో సత్తెనపల్లి పట్టణానికి చెందిన బూర్సీ ఏడుకొండలు తీవ్రంగా గాయపడగా అచ్చంపేట కు చెందిన కత్తుల కమల స్వల్పంగా గాయపడింది.అచ్చెంపెట నుండి సత్తెనపల్లి వస్తున్న ఆటో రెంటపాళ్ళ సమీపంలో అదుపు తప్పి బోల్తా పడింది. గాయపడిన వారిని సత్తెనపల్లి ఏరియా ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పెసర పైరు అగ్నికి ఆహుతి

ప్రజాశక్తి-దుగ్గిరాల : వరి చేలో చెత్త తగలబెట్టడానికి ఒక రైతు చేసిన ప్రయత్నం దాదాపు 70 ఎకరాల పెసర పైరును అగ్నికి ఆహుతయ్యింది. మండలంలోని కంఠంరాజు కొండూరు గ్రామ పరిధిలోని పొలాల్లో శుక్రవారం జరిగిన ఈ ఘటనలో ఇప్పుడిప్పుడే మొలకెత్తుతున్న పెసర పైరు పూర్తిగా కాలిపోయింది. ఖరీఫ్ అనంతరం ఈ ప్రాంతంలో రైతులు రెండో పంటగా మినుము పెసర సాగు చేస్తారు. ధర అధికంగా ఉండటంతో ఈ సంవత్సరం అధికంగా పెసర సాగు చేపట్టారు. తుపాన్ దెబ్బకు నష్టపోయిన రైతన్నలకు ఈ మానవ తప్పిదం ఇంకా నష్టాన్ని కలిగించినది. నష్టం దాదాపు మూడు లక్షల వరకు ఉండవచ్చునని రైతులు తెలిపారు. తెనాలి నుండి వచ్చిన అగ్నిమాపక వాహనం మంటలను అదుపులో తెచ్చినది లేకుంటే నష్టం ఇంకా ఎక్కువగా ఉండేదని రైతులు తెలిపారు.



కంఠంరాజు కొండూరు గ్రామ పరిధిలో అగ్నికి ఆహుతైన పెసర పైరు

ప్రభుత్వ బెదిరింపులకు భయపడం



బంగారు తల్లి 2.0ను సత్తెనపల్లి ఏరియా ఆసుపత్రిలో ప్రారంభించిన మంత్రి అంబటి రాంబాబు, కలెక్టర్ శివశంకర్

ప్రజాశక్తి-సత్తెనపల్లి

సత్తెనపల్లి ఏరియా వైద్యశాలలో బంగారు తల్లి 2.0 పథకాన్ని జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు, కలెక్టర్ లోతేటి శివశంకర్ లు శుక్రవార ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పథకం ద్వారా ఆడపిల్లలు ఆరోగ్యాన్ని ప్రభుత్వం పరీక్షలు చేయడం జరుగుతుందని చెప్పారు. అనంతరం ఆడపిల్లల తల్లులకు మంత్రి, కలెక్టర్ లు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్తెనపల్లి ఏరియా ఆసుపత్రిలో బంగారు తల్లి 2.0 పేరుతో ఆడపిల్లలకు పుట్టినరోజు వేడుకలు చేపట్టిన కార్యక్రమానికి ధన్యవాదాలు తెలిపారు. ఆడపిల్లలు పల్నాడు జిల్లాలో తక్కువగా ఉన్నారని, వారి నిష్పత్తిని పెంచేందుకు బంగారు తల్లి 2.0 ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

కనమర్లపూడిలో 'గ్రామోదయం'

ప్రజాశక్తి-వినుకొండ

ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కార్యక్రమం 'గ్రామోదయం'లో భాగంగా శుక్రవారం శావల్యాపురం మండలంలోని కనమర్లపూడిలో కలెక్టర్ శివ శంకర్ లోతేటి పర్యటించారు. గ్రామంలోని స్థానిక ఎస్సీ కాలనీలో పర్య టించారు, కాలనీలో పారిశుద్ధ్య పనులతో పాటు సైడ్ డ్రైన్లను పరిశీలించారు. గ్రామస్తులతో ఆయన మాట్లాడారు. ప్రధాన సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. కోతుల బెడద ప్రధానంగా ఉందని స్థానికులు విన్నవించారు. ఆయా సమస్యలపై అధికారులతో మాట్లాడారు. అనంతరం 'బంగారు తల్లి'ను, 'గడపగడపకు మన ప్రభుత్వం' పనులను పరిశీలిం చారు. స్థానిక ప్రభుత్వ పాఠశాలలోని చిన్నారులతో మాట్లాడారు.

కలెక్టర్ సమీక్ష

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

జిల్లాలో వినూత్నంగా చేపట్టిన 'గ్రామోదయం', 'నవోదయం' కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారులు గుర్తించిన పనులపై తగిన ఉత్తర్వులు జారీచేసి పనులు త్వరిత గతిన పూర్తయ్యేలా చూడాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధి.కారులకు సూచించారు. శుక్రవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారులతో అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రధానంగా గడపగడపకు మన ప్రభుత్వం,దివ్యాంగుల ఓటరు నమోదు, బంగారుతల్లి వంటి కార్యక్రమాలపై సమీక్షించారు.



మెగా చెక్కును ఆవిష్కరిస్తున్న కలెక్టర్ శివశంకర్

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తాడేపల్లి క్యాంప్ కార్యాలయం నుండి నవరత్నాలు కార్యక్రమం కింద అర్హత ఉండి ప్రభుత్వ పథకాలు అందని లబ్ధిదారులకు బై యాన్యువల్ శాంక్షన్స్ (2023-2024) (1,ఆగష్టు-2023 నుండి డిశంబర్31, 2023 వరకు)కింద లబ్ధిదారులుకు నేరుగా వారి వారి ఖాతాలలో నిధులు జమ చేసే కార్యక్రమాన్ని లాంఛనంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు. నరసరావుపేట లోని కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్సు హాలు నుండి వర్చువల్ విధానంలో పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ పాల్గొన్నారు. జిల్లాలో 2785 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.4,18,49,318 మెగా చెక్కును ఆవి ష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్, లబి దారులతో మాట్లాడారు.ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సమ్మెను విచ్ఛిన్నానికి ప్రభుత్వం కుట్ర
అంగన్వాడీలు కన్నెర్ర చేస్తే ప్రభుత్వం కూలుతుంది: సిఐటియు

ప్రజాశక్తి-మాచర్ల

అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించకుండా, సమ్మెను విచ్ఛిన్నం చేసేందుకు ప్రభుత్వం చేసే బెదిరింపులకు భయపడేది లేదని సిఐటియు పల్నాడు జిల్లా నాయకులు ఆంజనేయులు నాయక్ అన్నారు. అంగన్‌వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారానికి 25వ రోజుకి చేరింది. స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన శిబిరాన్ని ఆంజ నేయులు నాయక్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా లక్షల సంఖ్యలో ఉన్న అంగన్‌వాడీలు కన్నెర్ర చేస్తే ప్రభుత్వం పేక మేడలా కూలిపోతుందన్నారు. నాయకులు జిల్లా కేంద్రాల్లో కూడా త్వరలో రిలే నిరాహారదీక్షలకు దిగనున్నట్లు చెప్పారు. ప్రభుత్వ మొండి వైఖరిపై తాడోపేడో తేల్చుకుందామన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు బండ్ల మహేష్, సురేష్, సమ్మె శిబిరంలో అంగన్‌వాడీ యూనియన్ నాయకులు ఉషారాణి, ఇందిరా, కె.పద్మావతి, కోటేశ్వరి, సుందర లీల, శారద, దుర్గా శివలక్ష్మి, రుక్మిణి, జయ లక్ష్మి, శివపార్వతి, లీలావతి, వెంకట రమణ, సైదమ్మ,చిలకమ్మ, మల్లేశ్వరి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-నాదెండ్ల

నాదెండ్ల సిడిపిఒ కార్యాలయాన్ని అంగన్వాడి టీచర్లు, ఆయాలు ముట్టడించారు.నాదెండ్ల ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో సుమారు 500 మంది టీచర్లు ,ఆయాలు పాల్గొన్నారు. అంగన్వాడీల న్యాయమైన కోరి కలు తీర్చే వరకు సమ్మె కొనసాగుతుందని అన్నారు. అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ సమ్మెలో ఉండగా ఫోన్ చేసి సమ్మె విరమించి డ్యూటీకి హాజరు కావాలని బెదిరిస్తున్నారని అన్నారు. తమపై ఒత్తిడిలు, బెదిరింపులు మానుకోవాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ సందర్భగా కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాధాకృష్ణ మాటాడుతూ ముఖ్యమంత్రి అంగన్వాడీల పట్ల మౌనవ్రతం వీడి చర్చలు జరిపి వారికి న్యాయమైన కోర్కెలను తీర్చాలని అన్నారు. అనంతరం సిడిపిఓ శాంతకుమారికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో చిలకలూరిపేట సిఐటియు మండల కన్వీనర్ పేరుబోయిన వెంకటేశ్వర్లు, యడ్లపాడు సిఐటియు మండల కన్వీనర్ టి.కోటేశ్వరరావు, ఐద్వా సీనియర్ నాయకులు చాగంటి అమరమ్మ, కెవిపిఎస్ జిల్లా సహాయక కార్యదర్శి ఎం.ఎల్సన్ ,అంగన్వాడి ప్రాజెక్టు కార్యదర్శులు రమాదేవి సావిత్రి పాల్గొన్నారు

ప్రజాశక్తి-పెదకూరపాడు

అంగన్వాడీలు ఆకులు తింటూ తమ నిరసన తెలిపారు. శుక్రవారం మండలంలోని తాళ్లూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు వద్ద ఈ కార్యక్రమం నిర్వహించారు. గత 25 రోజుల నుంచి సమ్మె చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడంతో ఆకులు తిని బ్రతకాలని వారు ప్రశ్నిస్తున్నారు. ఈ కార్యక్రమం వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జరిగింది.

ప్రజాశక్తి-సత్తెనపల్లి

అంగన్వాడీలు ఒంటికాలిపై నిల్చుని వినూత్న రీతిలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక తాలూకా సెంట్రల్ ఏర్పాటు చేసిన సమ్మె శిబిరాన్ని ముఖ్య అతిథి సిఐటియు మండల కార్యదర్శి పెండ్యాల మహేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐసిడిఎస్ అధికారులు అంగన్వాడీలపై బెదిరింపులకు పూనుకోవడం సరికాదన్నారు. సమ్మెను మరింత ఉధృతం చేస్తామని, అందులో భాగంగానే శనివారం నుండి 24 గంటలు నిరాహార దీక్షలు చేపట్టనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సత్తెనపల్లి ప్రాజెక్టు అధ్యక్ష,కార్యదర్శులు గుజ్జర్లపూడి సుజాత, ఎం.అహల్య, సెక్టార్ లీడర్లు ఉమామహేశ్వరి,జ్యోతి,అంజలి, ధనలక్ష్మి, సత్తెనపల్లి, ముప్పాళ్ళ,రాజుపాలెం మండలాల అంగన్వాడీ వర్కర్స్ , హెల్పర్స్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అమరావతి

అంగనవాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగించాలని పల్నాడు జిల్లా సిఐటియు ఉపాధ్యక్షులు గంజిమాల రవిబాబు అన్నారు. అంగన్వాడీల సమ్మె పోరాటానికి రవిబాబు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారుల ద్వారా బుజ్జగింపు ప్రయత్నాలు మానుకోవాలని ప్రభుత్వానికి తెలిపారు. అనంతరం అమరావతి మండల సిఐటియు కార్యదర్శి బి.సూరిబాబు మాట్లాడారు.

ప్రజాశక్తి-ఈపూరు

మండల కేంద్రమైన ఈపూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు వద్ద అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు ముఖానికి నల్ల రిబ్బన్లు ధరించి నిరసన వ్యక్తం చేశారు. అంగన్వాడీల సమ్మెకు వినుకొండ ఏఐటీయూసీ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడారు. కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు మేడికొండ దేవ సహాయం, సిపిఐ నాయకులు సత్యా నందం రామారావు పాల్గొన్నారు.



వినుకొండలో



సమ్మె ఇరవై ఐదో రోజుకు చేరడంతో 25 అంకె ఆకారంలో అమరావతిలో అంగన్వాడీల నిరసన



మాచర్ల



సత్తెనపల్లి



నాదెండ్ల



పెదకూరపాడులో ఆకులు తింటూ నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు



ఈపూరులో కళ్లకు నల్ల రిబ్బన్లు ధరించి నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు

ప్రజాశక్తి-వినుకొండ

స్థానిక సురేష్ మహల్ రోడ్‌లో అంగన్‌వాడీ సమ్మె శిబిరంలో నిరసన కొనసాగింది. ప్రభుత్వం డెడ్ లైన్ విధించి అందరూ విధులలో చేరాలని అధికారులు తాకీదులు పంపారు. తమ సమస్యలు పరిష్కారమయ్యే వరకు సమ్మె విరమించమని అంగన్వాడీలు స్పష్టం చేశారు. సమ్మెకు ఎఐటియుసి, సిఐటియు నాయకులు మద్దతు తెలిపారు. నాయకులు ఎ. మారుతి వరప్రసాద్, హనుమంతరెడ్డి , ఆంజనేయులు, శివరామకృష్ణ, రైతు సంఘం నాయకులు ఆశీర్వాదం సత్యనారాయణ, జిల్లా కోశాధికారి లక్ష్మీ ప్రసన్న, శారమ్మ, మున్ని, ఉమా శంకరి, కృష్ణ కుమారి, నిర్మల, శ్రీదేవి, జి.పద్మ పాల్గొన్నారు.

అంగన్వాడీల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు

ప్రజాశక్తి-మంగళగిరి

అంగన్వాడీల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే స్పందించి పరిష్కరించాలని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు అన్నారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీల యూనియన్ ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె శుక్రవారం 25 రోజు చేరింది. అంబేద్కర్ సెంటర్‌లో ఏర్పాటుచేసిన సమ్మె శిబిరాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు సందర్శించి మద్దతు తెలిపారు. అంగన్వాడీలకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమ్మె చేస్తుంటే అధికారులు , మంత్రులు బెదిరింపులకు దిగడం తగదన్నారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే ఉమామహేశ్వరరావు సమ్మె శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు జవహర్‌లాల్, వై కమలాకర్, పి బాలకృష్ణ, వినీల రుక్మిణీ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తాడేపల్లి : తెలంగాణ కంటే ఆంధ్రాలో అంగన్‌వాడీలకు అదనంగా వెయ్యి రూపాయలు ఇస్తానని సిఎం చెప్పిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు డిమాండ్ చేశారు. తాడేపల్లి తహశీల్దార్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీల దీక్షలకు ఆయన మద్దతు తెలిపి మాట్లా డారు. సిఐటియు నాయకులు వేముల దుర్గారావు, దొంతిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ పోలీసుల బెదిరింపులు లెక్క చేయకుండా ముందుకు సాగాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు కొట్టె కరుణాకరరావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు దుర్గారావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తుళ్లూరు: తమ సమస్యలు పరిష్కారమయ్యే వరకు సమ్మె కొనసాగిస్తామని అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు స్పష్టం చేశారు. తుళ్లూరు లోని సమ్మె శిబిరం వద్ద నేలపై కూర్చొని నిరసన తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శి స్వర్ణలత,కరి మూన్,రజనీ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదకాకాని రూరల్ : పెదకాకాని సెంటర్లో అంగన్వాడీలు చేస్తున్న సమ్మె శుక్రవారం నాటికి 25వ రోజు చేరింది.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజీ మాట్లాడుతూ అంగన్వాడి వర్కర్స్, హెల్పర్ల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి నన్నపనేని శివాజీ, కె. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తెనాలిరూరల్ : స్థానిక విఎస్ఆర్ కళాశాల ఎదురుగా నిర్వహిస్తున్న సమ్మెకు సిఐటియు, సిపిఎం పార్టీలు తమ పూర్తి మద్దతును తెలుపుతున్నాయి. 25 రోజులుగా రోడ్లెక్కి నిరసన తెలుపుతున్న అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలపై ప్రభుత్వం ప్రదర్శిస్తున్న మొండి వైకిరిని ఖండిస్తున్నట్లు సిపిఎం నాయకులు కొల్లిపర బాబు ప్రసాద్ తెలిపారు. రిలే నిరాహారదీక్ష నిర్వహించిన అంగన్వాడీలకు పండ్లరసం ఇచ్చి దీక్ష విరమింపజేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు హుస్సేన్ వలి, యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఎవిఎన్ కుమారి పాల్గొన్నారు.

ప్రజాశక్తి- తాడికొండ : అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు 24రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని నాయకులు మండిపడ్డారు. తాడికొండలో అంగన్వాడీల సమ్మె శిబిరాన్ని వారు సందర్శించి మద్దతు తెలిపారు.


తాడికొండలో


తుళ్లూరులో


తాడేపల్లి అంగన్వాడీ సమ్మె శిబిరంలో మాట్లాడుతున్న పాశం రామారావు


మంగళగిరిలో మాట్లాడుతున్న ఉమామహేశ్వరరావు


పెదకాకానిలో మాట్లాడుతున్న వై నేతాజీ

కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు చింతల భాస్కరరావు,సుబ్బాయమ్మ, వెంకటలక్ష్మి, శేషమ్మ పాల్గొన్నారు.

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

మున్సిపల్ కార్మికుల సమ్మెకు సిపిఎం, యుటిఎఫ్, ప్రజాసంఘాల నాయకులు మద్దతు

ప్రజాశక్తి-తాడేపల్లి

తెల్లవారుజామున లేచి ఊళ్లు, పట్టణాలు శుభ్రం చేస్తున్న మున్సిపల్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు కోరారు. తాడేపల్లి మున్సిపల్ కార్యాలయం ముందు డిమాండ్ల సాధన కోసం ఆందోళన చేస్తున్న పారిశుధ్య కార్మికులనుద్దేశించి శుక్రవారం ఆయన మాట్లాడారు. తాను సిఎం అయితే పారిశుధ్య కార్మికులను పర్మినెంట్ చేస్తానని ఇచ్చిన హామీ నేటికీ నెరవేరలేదన్నారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఒకే విధమైన పని చేసే కార్మికులు ఇచ్చే జీతాల్లో ఎందుకు వ్యత్యాసం చూపిస్తున్నారని ప్రశ్నించారు. సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. 60 మంది చేసే పనిని 30 మంది చేస్తూ, పని భారం మోస్తున్న కార్మికులకు న్యాయమైన జీతాలు ఇవ్వాలని కోరారు. అందరికీ బటన్ నొక్కే కార్యక్రమం చేపట్టిన సిఎం పారిశుధ్య కార్మికులకు, వివిధ రంగాల్లో పని చేస్తున్న కార్మికులకు కూడా బటన్ నొక్కి ఆర్థిక లబ్ది చేకూర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బూరుగ వెంకటేశ్వర్లు, దొంతిరెడ్డి వెంకటరెడ్డి, కొట్టె కరుణాకరరావు, ఎన్.దుర్గారావు, డి.విజయబాబు, వై.కోటేశ్వరరావు, ఎఐటియుసి నాయకులు టి.వెంకటయ్య, ఎం.రామారావు, ఎ.శౌరిబర్తులం, కె.వెంగమ్మ, నాగమణి, వి.శాస్త్రి, ఎం.డేవిడ్‌రాజు, సిహెచ్.మరియదాసు, కృష్ణతులసి, ఆర్.వేణు, కుశలవరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి తెనాలి : సమస్యల పరిష్కారం కోరుతూ మున్సిపల్ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం 11వ రోజుకి చేరింది. సమ్మె కార్యాచరణలో భాగంగా స్థానిక పురపాలక సంఘ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన సమ్మె శిబిరంలో కార్మికులు కంచాలు మోగిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు ములకా శివ సాంబి రెడ్డి మాట్లాడుతూ కార్మికుల సమ్మెతో పారిశుధ్యం క్షీణించి ప్రజలు రోగ పీడితులుగా మారకముందే ప్రభుత్వం సమ్మె విరమింప చేయాలని, కార్మికుల సమ స్యలు పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ కార్య దర్శి మంగళగిరి వెంకటేశ్వర్లు, ఎం పద్మ, గౌరవ అధ్యక్షులు షేక్ హుస్సేన్ వలి, వి సుధాకర్, ఆర్ వెంకటేశ్వర్లు, విజయలక్ష్మి, నాగరాజు, నాగేంద్రబాబు, వేణుగోపాలరావు, రామయ్య పాల్గొన్నారు. మున్సిపల్ కార్మికుల సమ్మెకు యుటిఎఫ్ యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ ఎస్ బసవేశ్వర రావు,యుటిఎఫ్ తెనాలి అధ్యక్ష కార్యదర్శులు పి సౌజన్య, డి ప్రదీప్ చంద్ర, వి స్వామి, కె ప్రేమ్ కుమార్, జి ప్రసన్నత కుమార్, ఎం స్వరూప రాణి మద్దతు తెలిపారు.

ప్రజాశక్తి-మంగళగిరి : మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న నిరవధిక సమ్మె 11వ రోజు మంగళగిరి మున్సిపల్ కార్పొరేషన్ ఎదుట వంటావార్పు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు ప్రారంభించి కార్పొరేషన్ కార్యాలయం ఎదుటే రోడ్డుపై భోజనాలు చేస్తూ మున్సిపల్ కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల న్యాయమైన సమస్యల పరిష్కారం కై చేపట్టిన సమ్మెకు సిపిఎం సంపూర్ణ మద్దతు తెలిపారు. మున్సిపల్ కార్మికుల సమ్మెకు వ్యవసాయ కార్మిక సంఘం గుంటూరు జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు మద్దతు తెలిపారు. యూనియన్ నాయకులు వై శివ నాగేశ్వరావు, కె యేసు శ్రీను, ఎం నాగార్జున, డి శంకర్, అంజమ్మ పాల్గొన్నారు.

ప్రజాశక్తి- మంగళగిరి రూరల్ : పారిశుధ్య కార్మికుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందంటూ రాజధాని లోని ఎర్రబాలెంలో పొర్లు దండాలు పెడుతూ కార్మికులు నిరసన తెలిపారు. వంట వార్పు చేసి రోడ్డుపైనే భోజనాలు చేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజధాని ప్రాంత మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు ఎంరవి మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికుల సహనాన్ని పరీక్షిస్తే ప్రభుత్వం ఫలితం అనుభవిస్తుందని హెచ్చరించారు. కార్యక్రమానికి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు టి బాబు ఓరామారావు కే కోటేశ్వరి ఎం పార్వతి ఎన్ దివ్య టి రాంబాబు ఎన్ సాంబయ్య కే ఆంజనేయులు సిహెచ్ మల్లేశ్వరి రమాదేవి టి జయమ్మ పెద్ద శ్రీలక్ష్మి తదితరులు నాయకత్వం వహించారు.


ప్రజాశక్తి- మంగళగిరి రూరల్ : వంట వార్పు చేపట్టి పారిశుద్ధ కార్మికులు తమ సమస్యల ను పరిష్కరించాలంటూ వినూత్న రీతిలో కాజ గ్రామంలో నిరసన తెలిపారు. కాజా గ్రామంలో సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శుక్రవారం 11వ రోజుకు జరుగుతున్నాయి. దీక్షలను ఉద్దేశించి సిఐటియు నాయకులు వై నేతాజీ మాట్లాడుతూ ఎంటిఎంసి లో విలీనమైన గ్రామాల పారిశుధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. 11 రోజుల నుండి కార్మికులు నిరసన చేపడుతున్న ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ స్పందించి చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నేతలు పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.


మంగళగిరిలో మున్సిపల్ కార్మికులకు భోజనం వడ్డిస్తున్న సిపిఎం నాయకులు



తెనాలిలో మున్సిపల్ కార్మికులకు మద్దతు తెలుపుతున్న యుటిఎఫ్ నాయకులు


ఎర్రబాలెంలో పొర్లు దండాలతో నిరసన


తాడేపల్లిలో మున్సిపల్ కార్మికులకు మద్దతు తెలుపుతున్న పాశం రామారావు


మంగళగిరి మండలం కాజలో



28వ వార్డులో అభివృద్ధి పనులు

ప్రజాశక్తి-మాచర్ల

పట్టణంలోని 28వ వార్డులో పలు అభివృద్ధి పనులను శుక్రవారం ప్రభుత్వ విప్, ఎం.ఎల్.ఎ పిన్నెల్లి రామక్రిష్ణారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎం.ఎల్.ఎ పిన్నెల్లి రామక్రిష్ణారెడ్డి మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో అభివృద్ధి పనులు ఒక వైపు, ప్రజా సంక్షేమం మరో వైపు జోడు గుర్రాలుగా పరుగుపెడుతున్నట్లు వివరించారు. సిసి డ్రైన్, మున్సిపల్ వాటర్ ప్లాంట్‌లను ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాచర్ల చినఏసోబు, మున్సిపల్ కమిషనర్ ఇవి రమణబాబు, మాజీ మున్సిపల్ చైర్మన్ తురకా కిషోర్, బోయ రఘురామిరెడ్డి, వైస్ చైర్మన్ పోలూరి నరసింహారావు పాల్గొన్నారు.



నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట స్థానిక రామిరెడ్డిపేటలోని నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో సంక్రాంతి సంబరాలలో భాగంగా విద్యార్థుల తల్లులతో ముగ్గుల పోటీలు నిర్వహించారు. సంబరాలలో భాగంగా మహిళలు పోటీపడి ముగ్గులు వేసి రంగులు అద్దారు. పోటీలకు న్యాయ నిర్ణేతలుగా నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాల ప్రొఫెసర్ లు డాక్టర్ పొన్నూరి లక్ష్మి, డాక్టర్ రామ కోటయ్యలు వ్యవహరించారు. ఉత్తమ రంగవల్లులు అద్దిన మహిళలకు బహుమతి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా స్కూల్ ఎజిఎం లక్ష్మణ రెడ్డి మాట్లాడుతూ ఇటువంటి సంబరాలు ఉపాధ్యాయులకు విద్యార్థుల తల్లిదండ్రుల మధ్య స్నేహపూర్వక సంబంధాలు మెరుగుపడేందుకు దోహదం చేస్తాయన్నారు. నారాయణ ఇంగ్లీషు మీడియం స్కూల్ లో విద్యార్థులకు ఒత్తిడి విద్య అందించడంతో పాటు ఆటపాటలకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. అనంతరం న్యాయ నిర్ణేతలను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ బాలశౌర్య, ఉపాధ్యాయులు సరోజిని, గౌస్య, లక్ష్మీ కోమలి, అబిదా, సుమతి, శివ రంజని,దివ్య,రాణి పాల్గొన్నారు.

13న తెలుగు రాష్ట్రాల స్థాయి పాటల పోటీలు

ప్రజాశక్తి-మాచర్ల

జనవరి 13న మాచర్ల పట్టణంలో మానుకోండ కళ్యాణ మండపంలో లయన్స్ క్లబ్ ఆఫ్ మాచర్ల చెన్నకేశవ ఆధ్వర్యంలో తెలుగురాష్ట్రాల స్థాయి పాటల పోటీలను నిర్వహిస్తున్నట్లు క్లబ్ జిల్లా సాంస్కృతిశాఖ అధ్యక్షులు డాక్టరు ఎం.కమలాసన్‌రావు తెలిపారు. 13వ తేదిన ఆసక్తిగల గాయకులందరు ఉదయం 10 గంటలకు మానుకోండ కళ్యాణమండపానికి రావాలని, స్క్రూటీని నిర్వహిస్తామని చెప్పారు. ఎంపికైన వారికి సాయంత్రం 6 గంటలకు ఫైనల్ పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. గెలుపొందినవారికి నగదు బహుమతులు, ప్రోత్సహకాలు అందజేస్తామన్నారు. పోటీల్లో పాల్గొనే వారికి వసతి, భోజన ఏర్పాటు ఉంటుందన్నారు. ఎంట్రీ ఫీజు లేదని, వయోభేదం, వయో పరిమితి లేదన్నారు. ఆసక్తిగల గాయకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివరాలకు 9441065 681 నంబరులో సంప్రదించాలని చెప్పారు.

పోటీ కార్మికులను దింపి ప్రభుత్వం రౌడీయిజం

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

మున్సిపల్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని లేకపోతే ఈ నెల 8న కలెక్టర్ ఆఫీస్ ముట్టడి చేపడతామని ఆ సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు షేక్ సిలార్ డిమాండ్ చేశారు. 11వ రోజు పట్టణంలోని ఐలాండ్ సెంటర్‌లో నిర్వహిస్తున్న సమ్మె శిబిరంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిలార్ మాట్లాడుతూ గత 11 రోజులుగా కార్మికుల సమ్మె చేస్తుంటే ప్రభుత్వానికి చీమకుట్టినట్టుగా కూడా లేదని విమర్శించారు.



పిడుగురాళ్లలో



దాచేపల్లిలో

సమస్య పరిష్కరించకపోగా పోటీ కార్మికులను దింపి కార్మికుల పొట్ట కొట్టాలని చూస్తోందని, వారిని తాము అడ్డుకుంటామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్మికులకు వేతనం రూ.26,000 ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని తదితర డిమాండ్ల సాధన కోసం ఈ నెల 8వ తేదీ సోమవారం జరిగే కలెక్టర్ ఆఫీస్ ముట్టడిలో కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి పెద్దిరాజు మాట్లాడుతూ కార్మికులకు వేతనాలు పెంచకపోతే భవిష్యత్తులో అన్ని ప్రజాసంఘాలు ఏకమై వారి డిమాండ్ల కోసం ప్రత్యక్ష కార్యాచరణ



మాచర్లలో

చేపడతామని హెచ్చరించారు సిఐటి మండల కార్యదర్శి తెలకపల్లి శ్రీనివాసరావు పారిశుద్ధ్య కార్మికులు కె.సీతారామయ్య, కొండలు, గుంటి నాగేశ్వరరావు ,దేవల వెంకటేశ్వర్లు, అభిలాష, రాజు ,తమ్మిశెట్టి శ్యాంకోటి, మార్తమ్మ, కంఫర్ట్ చేరవేరమ్మ, ఖమ్మంపాడు సుజాత, దేవం కొండ లక్ష్మి, కామంచిజేంద్ర పాల్గొన్నారు.

ప్రజాశక్తి-దాచేపల్లి

మున్సిపల్ కార్మికుల సమ్మెకు మద్దతుగా 14 వ వార్డు కౌన్సిలర్ షరీఫ్ మద్దతు తెలియజేశారు. కౌన్సిలర్ మాటాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జరిగే పారిశుద్ధ కార్మికుల సమ్మెపై మానవతా కోణంలో ఆలోచించాలని ప్రభుత్వాన్ని కోరారు. కొన్నిచోట్ల జరిగే కార్మికుల సమ్మెను విచ్ఛిన్నం చేసే చర్యలు పంచాయతి అధికారులకు తగదని అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వ కార్మిక సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో ఏసోబు,శ్రీనివాసరావు, సైదమ్మ, ఎ.సురేశ్, లాజరు, ఏవో నాగేశ్వరరావు, మరియదాసు ఎం.శివకృష్ణ, మరియమ్మ, భూలక్ష్మి, పి.కోటేశ్వరమ్మ పాల్గొన్నారు

మునిసిపల్ కార్మికుల సమ్మె శిబిరాన్ని సిఐటియు జిల్లా నాయకులు తెలగపల్లి శ్రీనివాసరావు, షేక్ శిలార్ మసూద్ సందర్శించి మద్దతు ప్రకటించారు. అనంతరం దాచేపల్లిలో కార్మికులు భిక్షాటన చేసి నిరసన తెలిపారు. సిలార్ మసూద్, తెలగపల్లి శ్రీనివాసరావు మాట్లాడారు.

ప్రజాశక్తి-మాచర్ల

మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, సుప్రీమ్ కోర్టు తీర్పు ప్రకారం వేతనాలు



మాచర్లలో

ఇవ్వాలని పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న సమ్మె కొనసాగింది. సిఐటియు, ఎఐటియుసి, సిటియుల ఆధ్వర్యంలో కార్మికులు సమ్మె చేస్తున్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఆంజనేయులు నాయక్, బండ్ల మహేష్, సిటియు నాయకులు అబ్రహం లింకన్, ఏఐటియుసి నాయకులు బాబురావు, యూనియన్ నాయకులు కొమెర రమణ, అనసూయ, బత్తుల చిన్నమ్మాయి, లక్ష్మీదేవి, దేవళ్ళ రమణ, ఇసాకు, ఆంజమ్మ, మల్లమ్మ, సుబ్బారావు, దేవళ్ళ వెంకటేశ్వర్లు, కోటేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వినుకొండ

రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందిందని సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్, ఏఐటీయూసీ వినుకొండ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావులు అన్నారు. వినుకొండ మునిసిపాలిటీ కార్మికులు చేస్తున్న సమ్మె దీక్షా శిబిరాన్ని జనసేన జిల్లా నాయకులు నిశంకర శ్రీనివాసరావు సందర్శించి.. మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారమయ్యే వరకూ వారి అండగా ఉంటామని చెప్పారు. దీక్షా శిబిరంలోని మున్సిపల్ కార్మికులు మున్సిపల్ ఆఫీస్ ముందు అర్ధ నగ్న ప్రదర్శన చేసి నిరసన తెలిపారు.సమ్మెకు మద్దతు తెలియ జేసిన వారిలో జనసేన నాసరయ్య, పోల రాజు, ఉషారాణి, శ్రీనివాసు, మున్సిపల్ కార్మిక నాయకులు సంపెంగుల అబ్రహం రాజు, పచ్చి గొర్ల యేసు, కంచర్ల కోటేశ్వరావు, సాయి, రాచపూడి ఏసు పదం, సంపెంగుల జాను, దేవమ్మ, గురవమ్మ, కొండమ్మ, నాగరాణి, రాహేలమ్మ, ఎఐటియుసి నాయకులు రాయబారం వందనం, పిన్న బోయిన వెంకటేశ్వర్లు, కొప్పరపు మల్లికార్జున ఉన్నారు.

ఎక్కడి చెత్త అక్కడే

ప్రజాశక్తి-సత్తెనపల్లి



పట్టణంలో ఎక్కడి చెత్త అక్కడే పేరుకుపోవడంతో దుర్గంధం వెద జల్లుతోంది. మున్సిపల్ కార్మికులు సమ్మె చేపట్టడంతో ఎవరు చెత్త రోడ్లపై వేయవద్దని మున్సిపల్ అధికారులు చెప్పినప్పటికీ పట్టణ ప్రజలు ఇన్ని రోజులుగా ఇళ్లల్లో ఉంచిన చెత్తాచెదారం రోడ్లపై వేశారు. దీంతో, రోడ్లన్నీ చెత్తా చెదారంతో నిండిపోయాయి. ఈ నేప థ్యంలో ప్రభుత్వం జోక్యం చేసుకొని మున్సిపల్ కార్మికుల సమ్మె విరమణ చేయించి పట్టణంలో పారిశుద్ధ్య సమస్య తలెత్తకుండా శుభ్రం చేయించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

అంధులకు ఆరాధ్యదైవం బ్రెయిలి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

అంధులకు జ్ఞాన కవాటాలను ప్రసాదించి బ్రెయిలీ లిపి ద్వారా వారి పాలిట మహనీయుడుగా లూయీ బ్రెయిలీ , నేటి ఆధునిక ఆవిష్కరణ లకు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తి ప్రదాతని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి పేర్కొన్నారు. పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట లూథర్న్ అంధుల పాఠశాలలో లూయీ బ్రెయిలీ జన్మ దిన వేడుకల సందర్భంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంధులకు ఆరాధ్యుడు బ్రెయిలీ అన్నారు. తాను అంధుల కోసం ప్రత్యేక లిపి ని రూపుదిద్ది వారిలో ఆత్మ విశ్వాసాన్ని



పెంపొందించారన్నారు. అంధుల క్యాలెండర్‌లను ఆవిష్కరించారు.విద్యార్థులుకు దుప్పట్లు పంచి కేక్ కట్ చేసారు. కార్యక్రమంలో జిల్లా దివ్యాంగుల శాఖ అధికారి సువార్త,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు సహకరించాలి

ప్రజాశక్తి-మాచర్ల

కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికుల సమ్మెలో ఉన్నప్పటికి పట్టణంలో శానిటేషన్ విభాగంపై ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తున్నట్లు కమీషనర్ ఇవి రమణబాబు తెలిపారు. ఆయన విలేఖరులతో మాట్లాడుతూ పర్మినెంట్ సిబ్బందికి తోడుగా 35 మంది అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసుకోని, సచివాలయాల సిబ్బందికి తగు సూచనలు చేస్తు, ఇళ్ళ నుండి వ్యర్థపదర్థాలు సేకరించటం, డంపింగ్ యార్డుకు తరలించటం చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు ఆసౌకర్యం లేకుండా స్పందిస్తున్నట్లు తెలిపారు. పట్టణంలోని అన్ని వర్గాల వారు మున్సిపల్ సిబ్బందికి, వాహనాలలో చెత్త వేసి సహకరించాలని కోరారు.

తెనాలి డిపోకి కొత్త ఆర్టీసీ బస్సులు



గ్యారేజ్ సిబ్బందితో మాట్లాడుతున్న జిల్లా ఆర్టిసి అధికారి రవికాంత్

ప్రజాశక్తి-తెనాలిరూరల్

జిల్లా పబ్లిక్ ట్రాన్స్ పోర్ట్ అధికారి ఎం రవికాంత్ తెనాలిఆర్టీసీ డిపోను సందర్శించారు. తెనాలి గ్యారేజీలో నెలకొన్న పరిస్థితులు, సిబ్బంది పనితీరును శుక్రవారం పరిశీలించారు. అనంతరం గ్యారేజి ఆవరణలో సమావేశం ఏర్పాటుచేసి వారిని ఉద్దేశించి మాట్లాడారు. డిపోలో బస్సుల నాణ్యత ప్రమాణాలు మెరుగు పరిచే విధంగా నైపుణ్యంతో పనిచేయాలని సిబ్బందికి సూచిం చారు. బ్రేక్ డౌన్ సమస్య తలెత్తకుండా బస్సుల రన్నింగ్ పని తీరును పరిశీలించాల్సిన బాధ్యత గ్యారేజి సిబ్బందిపై ఉందన్నారు. కండిషన్ లో ఉన్న బస్సులను నడపడం ద్వారా డ్రైవర్లు మెరుగైన ప్రయాణాన్ని అందించే అవకాశం ఉందన్నారు. తెనాలి బస్ డిపో కి కొత్త బస్సులను సమకూర్చే ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. వ్యక్తిగతమైన అభ్యర్ధనలు, సమస్యలు సిబ్బంది తెలియపరిస్తే వాటిని వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. లీటరుకు అత్యధిక కోలోమీటర్లు కనబర్చిన డ్రైవర్లను అలాగే ఆదాయం కల్పించిన కండక్టర్లను అభినందించారు. ప్రస్తుతం డివిజన్ డిపో జోన్లలో తెనాలి ఆర్టిసి ప్రథమ స్ధానంలో నిలిచిందన్నారు. సమిష్టి కృషి ద్వారా తెనాలి డిపోను రాష్ట్రంలో ప్రథమ స్ధానంలో నిలపాలన్నారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ ఎ రాజశేఖర్, ట్రాఫిక్ అసిస్టెంట్ మేనేజర్ ఐజె ప్రసాదరావు, అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ ఎన్ ఎ నాయక్ కండక్టర్లు, డ్రైవర్లు, గ్యారేజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాన్ని పరిశీలించిన రాష్ట్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి



వివరాలు తెలుసుకుంటున్న ఆరోగ్య శాఖ కార్యదర్శి

ప్రజాశక్తి -దుగ్గిరాల

రాష్ట్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి డాక్టర్ మంజుల డి హోస్ మణి జగనన్న ఆరోగ్య సురక్ష ఫేస్ టు వైద్య శిబిరాన్ని శుక్రవారం పరిశీలించారు. స్థానిక బాలికల హైస్కూల్లో శుక్రవారం నుండి ఫేజ్ టు కార్యక్రమం ప్రారంభమైనది. ఈ సందర్భంగా ఆమె డి ఎం హెచ్ ఓ ఏ శ్రవణ్ బాబుని అడిగి వివరాలు తెలుసుకున్నారు. స్వయంగా డాక్టర్ అయినా ఆమె రెండు చేతులకు విడివిడిగా బీపీ చెక్ చేయించుకుని బీపీ ఆపరేటర్ ఏ విధంగా పనిచేస్తుంది పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. అంతకుముందు ఎంపీపీ డి సంతోష్ రూపవాణి జడ్పిటిసి ఎం అరుణ సర్పంచ్ బి ఖుషీ భాయ్ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. మంగళగిరి ఎన్నారై , కాటూరి ఆసుపత్రికి చెందిన డాక్టర్లు శిబిరానికి వచ్చిన వారిని పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. 230 మందిని పరీక్షించినట్లు స్థానిక పీహెచ్సీ డాక్టర్ అబ్దుల్ రెహమాన్ తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ ఇందిరా మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

దేశాన్ని దివాలా తీయించిన బిజెపి ప్రభుత్వం : కాంగ్రెస్‌పార్టీ

ప్రజాశక్తి-దుగ్గిరాల : బిజెపి ప్రభుత్వం దేశాన్ని దివాలా తీయించిందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ షేక్ సలీం విమర్శించారు. మండల కేంద్రం దుగ్గిరాలలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 9 సంవత్సరాల బిజెపి పరిపాలనలో నిత్యవసర వస్తువుల ధరలు పేద ప్రజలకు అందుబాటులో లేకుండా పోయాయని విమర్శించారు. ప్రైవేటీకరణ పేరుతో ప్రభుత్వ రంగ సంస్థలు కార్పొరేట్ కంపెనీలకు అప్పచెబుతున్నారని దేశం ఆర్థికంగా దివాలా తీసింది అని విమర్శించారు. ప్రజలు మార్పు కోరుకుంటు న్నారని రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ప్రజలను కోరారు పార్టీని బలోపేతం చేసే విధంగా కాంగ్రెస్ పార్టీ చర్యలు తీసుకుంటుంది అన్నారు. పార్టీ మండల అధ్యక్షులుగా కుప్పాల శ్రీరామ్ మూర్తి ఉపాధ్యక్షుడిగా పసుపులేటి నాగయ్యతో పాటు షేక్ మాలిక్ ఎస్ కే అబ్దుల్ షేక్ జాన్ కే శేఖర్ ఎస్ కే కలాం ఎం నాగేశ్వర రావు మండల కమిటీని ఏర్పాటు చేశారు.

ఫ్రైడేని డ్రైడే గా పాటించాలని ర్యాలీ

ప్రజాశక్తి- తెనాలి : ఫ్రైడే డ్రైడే గా పాటించాలని స్థానిక ఐతానగర్లో నిర్వహించిన అవగాహన ర్యాలీని జిల్లా మలేరియా అధికారి టి మురళీకృష్ణ పర్యవేక్షించారు. అయితానగర్ లోని మూడు సచివాలయాల పరిధిలోని సచివాలయ సిబ్బందితోపాటు ఆరోగ్య సిబ్బందితో కలసి ఫ్రైడే డ్రై డే నినాదాలతో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. ప్రజలకు నీటి నిల్వలు, దానివల్ల వచ్చే అనర్ధాలు, దోమల తీవ్రత పెరిగి తద్వారా వచ్చే వ్యాధులు, తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మలేరియా అధికారి సిహెచ్ ప్రభాకరరెడ్డి, రాజు నాయక్, సబ్ యూనిట్ ఆఫీసర్లు ఎస్ ఉమాకాంత్ , వంగల పున్నారెడ్డి, ఎ.బాల చంద్రమౌళి ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.





సభలో మాట్లాడుతున్న మేయర్

బుడంపాడులో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి మేయర్ శంకుస్థాపన

ప్రజాశక్తి-గుంటూరు

విలీన గ్రామాల అభివద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకున్నామని నగర మేయర్ కావటి మనోహర్ నాయుడు అన్నారు. శుక్రవారం బుడంపాడులో రూ.50లక్షలతో నగర పాలక సంస్థ నిర్మించనున్న క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి వైసిపి ప్రత్తిపాడు నియోజక వర్గ సమన్వయర్త బాలసాని కిరణ్ కుమార్, స్థానిక ప్రజలు, నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. మేయర్ మాట్లాడుతూ విలీన గ్రామాలలో ఇప్పటికే పలు అభివద్ధి పనులను ప్రణాళికా బద్ధంగా నిర్వహిస్తునామని, వాటిలో భాగంగానే కమ్యూనిటీ హాళ్ళను నిర్మిస్తున్నామన్నారు. బుడంపాడుకు త్రాగు నీటి సరఫరా సమస్య ఉండేదని దానిని ఇప్పటికే పరిష్కరించినట్లు చెప్పారు. బలసానికి కిరణ్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ఏర్పడ్డాక దళితులు, బి.సిలు, మైనారిటీల అభివద్ధికి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని తెలియచేశారు.కార్యక్రమంలో కార్పొరేటర్ దాసరి లక్ష్మిదుర్గవాసు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

సచివాలయాల సందర్శన



సచివాలయ అధికారులతో మాట్లాడుతున్న వేమారెడ్డి

ప్రజాశక్తి-తాడేపల్లి :పట్టణంలోని బ్రహ్మానందపురం, ప్రకాష్ నగర్‌లతో పాటు పలు సచివాలయాలు, పెనుమాక గ్రామ సచివాలయాన్ని ఎంటిఎంసి నగర వైసిపి అధ్యక్షులు దొంతిరెడ్డి వేమారెడ్డి శుక్రవారం సందర్శించారు. రూ.3 వేలు పింఛను అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మేకా శివారెడ్డి, పి.విజయ కుమార్, భాస్కరరెడ్డి, రవీంద్రరెడ్డి, సాంబిరెడ్డి, సందీప్‌రెడ్డి, మోషే, తాడేపల్లి మాజీ వైస్‌చైర్మన్ రామకృష్ణారెడ్డి, స్నేహ సంధ్య, డి.రమేష్, యు.కల్యాణ్, ఆర్.ఎలీషా పాల్గొన్నారు.

ఆలపాటి పెళ్ళికానుక

ప్రజాశక్తి-తెనాలిరూరల్

పార్టీలకు అతీతంగా ఆలపాటి పెళ్లికానుక అందజే యడం ముదావహమని వధువు తరపు బంధువులు తెలిపారు. తెనాలి మండలం కొలకలూరు గ్రామస్తులు మెట్ట నదిరేష్, దేవమణి దంపతుల కుమార్తె నవత వివాహ సందర్భంగా శుక్రువారం ఆమెకు ఆలపాటి రాజేంద్రప్రసాద్ పంపిన పెళ్లి కానుకగా ఉంగరాన్ని అందజేశారు. స్థానిక పార్టీ నేతలు వదువుకు చీర, సారే కూడా అందించారు.

పెన్షనర్స్ హాల్‌లో లైఫ్ సర్టిఫికెట్లు

ప్రజాశక్తి-మంగళగిరి :మంగళగిరి పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ కు లైఫ్ సర్టిఫికెట్లు మంగళగిరి పెన్షనర్స్ హాల్లో చేయబడుతున్నాయని అసోసియేషన్ అధ్యక్షులు వి గోపిరెడ్డి శుక్రవారం తెలిపారు. ఈ సదవకాశాన్ని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ లైఫ్ సర్టిఫికెట్లు తీసుకొని సంబంధిత అధికారులకు సమర్పించుకోవాలని ఆయన కోరారు.

నిరుపేద కుటుంబానికి పక్కా గృహ నిర్మాణం



ప్రజాశక్తి-మంగళగిరి

నియోజకవర్గ పరిధిలోని రేవేంద్రపాడు గ్రామానికి చెందిన ఒక నిరుపేద కుటుంబానికి పక్కా ఇల్లు నిర్మించడానికి శుక్రవారం బీసీ సంక్షేమ సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్ ఆధ్వర్యంలో శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. విస్తర్లు ఏరుకుంటూ బతికే ఓ కుటుంబానికి ఇల్లు లేకపోవడాన్ని చూసి పారేపల్లి మహేష్ అన్న మాట ప్రకారం పక్కా గృహ నిర్మాణానికి పూనుకున్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ మురుగుడు హనుమంత రావు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన అధ్యక్షులు కే క్రాంతి కుమార్, రాష్ట్ర నాయకులు ఎం హనుమంతరావు, ఏ శివాజీ, టి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణకారులకు వృత్తి పరికరాలు పంపిణీ

ప్రజాశక్తి-మంగళగిరి : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలకు ప్రాధాన్యత ఇస్తున్నారని నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య పేర్కొన్నారు. నారా లోకేష్ ఆర్థిక సహకారంతో లక్ష్మినరసింహా గోల్డ్ స్మిత్ వెల్ఫేర్ సొసైటీ తరుపున మంగళగిరి షరాఫ్ బజార్ బజారులోని స్వర్ణకారుల స్వయం ఉపాధికి శుక్రవారం వృత్తిపరమైన పరికరాలను అందజేశారు. 22 మంది స్వర్ణకారులకు రూ. 3 లక్షల విలువైన పరికరాలను సొసైటీ అధ్యక్షుడు గుంటి నాగరాజు ఆధ్వర్యంలో స్థానిక టీడీపీ నాయకుల ద్వారా అందజేశారు. కార్యక్రమంలో నందం అబద్దయ్య, రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి, గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, మంగళగిరి పట్టణ అధ్యక్షులు దామర్ల రాజు, రాష్ట్ర తెలుగుమహిళ కార్యదర్శి వింజమూరి ఆషాబాల తదితరులు పాల్గొన్నారు.





రైతు బజార్‌ను పరిశీలిస్తున్న ఆర్‌డి, కమిషనర్

పట్టణంలో మున్సిపల్ రీజినల్ డైరెక్టర్ పర్యటన

ప్రజాశక్తి-తెనాలి

మున్సిపల్ కార్మికుల సమ్మె నేపధ్యంలో పట్టణంలో పరిస్థితులను పరిశీలించేందుకు మున్సిపల్ రీజినల్ డైరెక్టర్ జి.శ్రీనివాసరావు పురపాలక సంఘానికి వచ్చారు. కమిషనర్ ఎం.జస్వంతరావుతో కలిసి పట్టణంలో పర్యటించారు. ముఖ్యంగా బుర్రిపాలెం రోడ్డులోని రైతు బజార్‌ను పరిశీలించారు. అలాగే కొత్తపేట, వహాబ్‌చౌక్, చెంచుపేట ప్రాంతాల్లో పర్యటించిన ఆయన కమిషనర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లకు పలు సూచనలు చేశారు. ఔట్ సోర్సింగ్ కార్మికుల సమ్మె నేపధ్యంలో అదనపు సిబ్బందితో క్లాప్ ఆటోల ద్వారా చెత్త సేకరణ జరపాలని, ప్రజలకు అసౌకర్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట శానిటరీ ఇన్‌స్పెక్టర్లు ఎ.రామచంద్రరావు, డి.శ్రీనివాసరావు, శానిటరి కార్యదర్శులు ఉన్నారు.

కనపర్తి జ్ఞాపకాలతో ఒకరోజు

ప్రజాశక్తి-తెనాలి

ఇటీవల మృతి చెందిన దళిత ఉద్యమనేత కనపర్తి ఏసురత్నం స్మారకంగా పట్టణానికి చెందిన భిన్న స్వరాలు సాహితీ సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో ఈనెల 7న సాయంత్రం 5.30 గంటలకు స్థానిక కవిరాజాపార్కులోని సీనియర్ సిటిజన్స్ భవన్‌లో 'ఏసురత్నంతో ఒక రోజు' పేరిట స్మారక సభ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు శుక్రవారం తెలిపారు. వివిధ ప్రజాసంఘాలు, సాహితీవేత్తలు పాల్గొనే సభలో ఏసురత్నం దళిత ఉద్యమ నేపధ్యం, ఆయనతో ఉన్న జ్ఞాపకాలు పంచుకోవాలని వారు కోరారు.

పేదలకు అన్నదానం, సరుకులు పంపిణీ

ప్రజాశక్తి -పొన్నూరు రూరల్

మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ కె.వి.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో కీర్తిశేషులు మల్లెబోయిన కృష్ణవేణి జయంతి సందర్భంగా కృష్ణవేణి వాటర్ ప్లాంట్ అధినేత మల్లెబోయిన నాగరాజు రైలు పేట రైల్వే స్టేషన్ వివేకానంద విగ్రహం వద్ద 60 మంది యాచకులకు అన్నదానం చేశారు. కసుకర్రు అమ్మ సేవ నిలయంలో నిత్య సరుకులు బ్రాహ్మణ కోడూరులో చైల్డ్ హోమ్‌లో పిల్లలకు, వృద్ధులకు అన్నదానం, నిత్య సరుకులు పంపిణీ చేశారు.



13న సంక్రాంతి ముగ్గుల పోటీలు

ప్రజాశక్తి - మంగళగిరి

రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఈ నెల 13వ తేదీ ఉదయం 8 గంటలకు మంగళగిరి టిడ్కో గృహ సముదాయంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లుగా నిర్వాహకులు తెలిపారు. శుక్రవారం మంగళగిరిలో జరిగిన విలేకరుల సమావేశంలో రోటరీ క్లబ్ ప్రతినిధులు ఐ అనిల్ చక్రవర్తి, గాజుల శ్రీనివాసరావు, కే సుందరయ్య, ఏ రేవంత్ మాట్లాడుతు పోటీలలో పాల్గొనే మహిళలు 799 52 566 09, 99 482 11 1 76 నెంబర్లకు ముందస్తుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు.

నేడు జనసేన కార్యదర్శి నాగబాబు రాక

ప్రజాశక్తి - తెనాలి :జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సినీ నటుడు నాగబాబు శనివారం తెనాలి రానున్నట్లు ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. మధ్యాహ్నం రెండు గంటలకు బోస్ రోడ్డులోని జనసేన పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు, వీర మహిళలు, మెగా కుటుంబ అభిమానులతో ఆయన సమావేశం అవుతారని తెలిపారు.

నేడు రౌండ్ టేబుల్ సమావేశం

ప్రజాశక్తి-గుంటూరు

"మోదీ హటావో-దేశ్ బచావో" నినాదంతో శనివారం ఉదయం 10 గంటలకు స్థానిక బ్రాడీపేట 2/6లోని యుటిఎఫ్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, మేధావులతో జరిగే రౌండ్‌టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయాలని సిపియం జిల్లా కార్యదర్శి పాశం రామారావు శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. మతోన్మాద బిజెపి కబంధహస్తాల నుండి దేశాన్ని కాపాడుకోవలసిన అవసరం ఉందన్నారు. భారత రాజ్యాంగ మౌళిక సూత్రాలైన ప్రజాస్వామ్యం, లౌకికతత్వం, ప్రాథమిక హక్కులు, ఫెడరలిజం, ఆదేశిక సూత్రాలను బిజెపి మంటగలుపుతుందన్నారు. దేశ సంపదను లూఠీచేసి అదాని, అంబానీలకు కట్టబెడుతూ పేద ప్రజలకు అన్యాయం చేస్తుందన్నారు. బిజెపి విధానాలకు వ్యతిరేకంగా అందరూ ఏకం కావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నేపథ్యంలో 'భారత రాజ్యంగ హక్కుల పరిరక్షణ వేదిక' పేరుతో జరుగుతున్న ఈ సమావేశాన్ని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు.

నేడు నూతలపాటికి విశిష్ట సేవ పురస్కారం



ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రత్తిపాడు మండలంలోని నిమ్మగడ్డవారి పాలెంకు చెందిన నూతలపాటి వీర ప్రకాశరావుకు గత 36 ఏళ్లుగా అందిస్తున్న సేవలకు గుర్తింపుగా సరస్వతి పరిషత్ శనివారం రాజమండ్రిలో విశిష్టసేవా పురస్కారంతో సత్కరించనుంది. నూతలపాటి వీరప్రకాశరావు 3 సంవత్సరాల ప్రాయంలో పోలియోకు గురైనా అకుంఠిత దీక్షతో ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి యం.ఏ. పట్టాను పొందడంతో పాటు హిందిలో డిప్లొమా కోర్సును పూర్తి చేశారు. 1982లో చలమయ్య కళాశాల అధ్యాపకుడిగా నియమితులయ్యారు. విద్యార్థి దశ నుంచి సేవాకార్యక్రమాలు చేపట్టారు. విద్యార్థులు, వికలాలంగులు, మహిళలకు పుస్తకాలు, స్కాలర్ షిప్‌లు అందించారు. వికలాంగుల రిజర్వేషన్ పెంచాలని పోరాటం చేశారు. 1983 నుంచి ఇప్పటివరకు లయన్సు క్లబ్ ద్వారా పలు సేవాకార్యక్రమాలు నిర్వహించారు. 82 వేల మందితో రక్తదానం, ప్రభుత్వ మహిళా కళాశాలలో కళావేదికను ఏర్పాటు చేశారు. వివిధ అంశాలపై సెమినార్లు నిర్వహించారు. విశిష్ట సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ శనివారం ఏపి సరస్వతి పరిషత్ ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం లో తెలుగు తోరణంలో విశిష్ట సేవలు అందించినందుకుగాను వీర ప్రకాష్ రావుకు విశిష్ట సేవా పురస్కారంతో ఘనంగా సత్కరించనున్నారు.

మలబార్‌లో డైమండ్స్ ప్రదర్శన

ప్రజాశక్తి-గుంటూరుజిల్లా ప్రతినిధి



గుంటూరు మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూమ్ లో మైన్ డైమండ్స్ షో ని ప్రారంభించారు. లక్ష్మీపురం మలబార్ షోరూమ్ లో ఏర్పాటు చేసిన షోని ప్రముఖ వైద్యులు డాక్టర్ పి.ఎన్.ఎస్. హరిత, వ్యాపార వేత్త రమణారావు ప్రారంభించారు. హరిత,వ్యాపారవేత్త రమణారావు మాట్లాడుతూ రోజు ధరించే బంగాలరు ఆభరణాలు,లైట్ వెయిట్,ప్లాటినం ఆభరణాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈనెల 5వ తేదీ నుండి 9 తేది వరకు మైన్ డైమండ్స్ ప్రదర్శన జరగనున్నట్టు చెప్పారు. పాత డైమండ్ ఆభరణాల మార్పిడి పై వంద శాతం విలువ,కొత్త డైమండ్ కొనుగోలు పై ఇరవై ఐదు శాతం తగ్గింపు లభిస్తుందన్నారు. నాణ్యమైన ఆభరణాలను అందించడం తో పాటు ఉచిత భీమా బై బాక్ వంటి ఆఫర్లను అందిస్తున్నట్టు తెలిపారు. ధ్రువీకరించిన బాధ్యతాయుత మూలాల నుండి సేకరించిన వజ్రాలను ఉపయోగించి వజ్రాభరణాలను రూపొందించడంలో నమ్మకం పాద దర్శకత మరియు నాణ్యతకు మల్బార్ గోల్డ్ అండ్ డైమండ్స్ కట్టుబడి ఉంది 28 దశల్లో నాణ్యత పరీక్షలను నిర్వహించడం ద్వారా అత్యుత్తమ నాణ్యత గల వజ్రాలను అందిస్తుందన్నారు. షోరూమ్ హెడ్ నదీర్ ,మార్కెటింగ్ మేనేజర్ గోపి కిరణ్ పాల్గొన్నారు.



జీవీ మాల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న సినినటి అనసూయ

పిడుగురాళ్లలో సినీనటి అనసూయ సందడి

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

పట్టణంలో ప్రధాన రహదారిలో ఆకృతి ఆధ్వర్యంలో నూతనంగా జీవి మాల్ ప్రారంభోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సినీనటి అనసూయ హాజరయ్యారు. జీవి మాల్ ప్రారంభోత్సవాన్ని అనసూయ నిర్వహించారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ జీవి మాల్ యాజమాన్యం పిడుగురాళ్ల పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఇప్పటివరకు రాష్ట్రంలో సుమారుగా 6 నూతన జీవి మాల్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనాలని అనసూయ ఆకాంక్షించారు. జీవి మాల్స్ యాజమాన్యం, డైరెక్టర్లు చైతన్య, రమేషు మాట్లాడుతూ పల్నాడు ప్రాంత ప్రజలకు తక్కువ ధరలో నాణ్యమైన వస్త్రాలు అందించేందుకు ఈ షాపింగ్ మాల్ ఏర్పాటు చేశామని తెలిపారు. సామాన్యులకు అందుబాటు ధరలో వస్త్రాలు అందజేస్తున్నామని, పండగలైనా ఇంటిలో పెళ్లిళ్లైనా ఇతర శుభకార్యాల కైనా మొట్టమొదటగా గుర్తుకొచ్చేది నూతన వస్త్రాలేనన్నారు. అలాంటి వస్త్రాలకు నాణ్యత ముఖ్యమని జీవి మాల్స్‌లో నాణ్యతతో కూడిన వస్త్రాలు వినియోగదారులకు అందుబాటు ధరలో అందించినట్లు వారు పేర్కొన్నారు.

3,317 మందికి ద్వైవార్షిక నగదు జమ

ప్రజాశక్తి-గుంటూరు

నవరత్నాల పథకాలకు అర్హత వుండి, వివిధ సాంకేతిక కారణాలతో లబ్ధి చేకూరని వారికి ద్వైవార్షిక నగదు మంజూరు కార్యక్రమం క్రింద జిల్లాలోని 3,317 మంది లబ్దిదారులకు రూ. 5 కోట్ల 7 లక్షలలను నేరుగా వారి బ్యాంకు ఖాతాలకు జమ చేసినట్లు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం తాడేపల్లిలోని సిఎం క్యాంపు కార్యాలయం నుండి జగన్‌మోహన్‌రెడ్డి 2023 ఆగష్టు నుండి డిసెంబర్ వరకూ అమలైన సంక్షేమ పథకాలకు సంబంధించి లబ్ది అందని అర్హులకు బటన్ నొక్కి వారి ఖాతాల్లో జగదు జమ చేశారు. ఈ కార్యక్రమాన్ని గుంటూరు కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే మద్దాలి గిరిధరరావు, కుమ్మరి, శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ మండేపూడి పురుషోత్తం, ఆప్కో ఛైర్మన్ గంజి చిరంజీవి, కష్ణబలిజ, పూసల సంక్షేమం, అభివద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్ కోలా భవాని మణికంఠ, విభిన్న ప్రతిభావంతుల , సీనియర్ సిటీజన్ సహాయ కార్పొరేషన్ చైర్ పర్సన్ ముంతాజ్ పఠాన్ పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ ఈబీసీ నేస్తం పథకం క్రింద 359 మందికి, అమ్మ ఒడి క్రింద 2037 మందికి, జగనన్న తోడు క్రింద 540 మందికి, కళ్యాణ మస్తు / షాదీ తోఫా క్రింద 75 మందికి, కాపు నేస్తం క్రింద 130 మందికి, నేతన్న నేస్తం క్రింద ఇద్దరికి, వాహన మిత్ర క్రింద 174 మందికి లబ్ది చేకూరిందన్నారు. కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ హరిహరనాథ్, సోషల్ వెల్ఫేర్ డిడి మధుసూదనరావు, బిసి కార్పొరేషన్ ఇడి దుర్గాభాయి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



మెగా చెక్కు అందచేస్తున్న కలెక్టర్ తదితరులు

భవిష్యత్ మీద ఆశ కలిగించాలి

విజ్ఞాన్ వర్క్‌షాప్‌లో విశేష్

ప్రజాశక్తి-గుంటూరు

విద్యార్థులకు సమస్యలు ఎదురైనప్పుడు అధ్యాపకులుగా, కౌన్సిలర్లుగా వారికి భవిష్యత్ మీద ఆశ కల్పించాలని ఇంటర్నేషనల్ న్యూరో లింగ్విస్టిక్ ప్రోగ్రామ్ (ఐఏఎన్ఎల్‌పి) ప్రెసిడెంట్ విశేష్ అన్నారు. వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీలో 'ఎంపవరింగ్ త్రూ ప్రివెన్షన్ - ప్రొఫెషనల్ ట్రైనింగ్ ఆన్ లైఫ్ -సేవింగ్ ఎడ్యుకేషన్' అనే అంశంపై మూడు రోజుల పాటు అధ్యాపకులకు, కౌన్సిలర్‌లకు నిర్వహించే వర్క్‌షాప్ ఘనంగా ప్రారంభించారు. విశేష్ మాట్లాడుతూ అధ్యాపకులుగా మీరందరూ విద్యార్థులను ఎప్పుడూ సరికొత్తగా ఆలోచించే విధంగా ప్రోత్సహించాలన్నారు. అలా చేయనట్లైతే మెదడు చెడు ఆలోచనలవైపు మరలుతుందన్నారు. తరగతిగదిలో ఉపాధ్యాయుడు లీడర్‌గా మారి తన ఫిలాసఫీని, తన ఆదర్శాలను విద్యార్థుల ముందుంచి వారిని గొప్ప ఆవిష్కర్తలుగా తయారు చేయాలని సూచించారు. తరగతి గదిలో పాఠ్యాంశాలను బోధించేటప్పుడు అధికార గర్వం కన్నా ప్రజాస్వామిక దక్పథం ప్రధానమన్నారు. ఉపాధ్యాయుడు అనే భావనకు బదులుగా తరగతి గదిలో తాను భాగస్వామిననే భావన కలిగి ఉండాలని పేర్కొన్నారు. తరగతిగదిలో ఉన్న విద్యార్థి మెరుగుపడటంతో పాటు.. తాను కూడా వారితో పాటు మెరుగుపడుతున్నాననే భావనతో పనిచేస్తే ఉత్తమ ఉపాధ్యాయునిగా గుర్తింపు పొందుతారన్నారు. తనకంటే గొప్పవారిగా తన విద్యార్థులను తయారుచేయాలనే కోరిక ప్రతి ఉపాధ్యాయునిలో ఉండాలన్నారు. జీవీఏ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైకాలజీ ఫౌండర్, క్లినికల్ సైకాలజిస్ట్ డాక్టర్ శ్రీకాంత్ గోగి మాట్లాడుతూ అధ్యాపకులు విద్యార్థుల సమస్యలు గుర్తించడంతో పాటు వారి భావోద్వేగాలను అర్థం చేసుకుని సునిశితంగా పరిష్కరించాలన్నారు.కార్యక్రమంలో ఏపీఏఐ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ క్రిష్ణభరత్, నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ జి.రాజేశ్వరరావు, నేషనల్ సెక్రటరీ రవిభార్గవ్, ఏపీఏఐ ఏపీ కమిటీ ప్రెసిడెంట్ ఎమ్‌పీ జానకిరామ్, వైస్ ప్రెసిడెంట్ పీవీవీ ప్రసాద్, ట్రెజరర్ అత్తోట తేజ, వర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ పాల్గొన్నారు.



వర్క్‌షాప్‌నకు హాజరైన అధ్యాపకులతో అతిథులు

సెయింట్ ప్యాట్రిక్స్‌లో వెజిటేబుల్, ఫ్రూట్ ఫెస్ట్

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక లాలాపేటలోని సెయింట్ ప్యాట్రిక్స్ స్కూల్లో స్కూల్ డైరెక్టర్ పి.సాయిబాబు, ప్రిన్సిపాల్ కోటిసూర్యం ఆధ్వర్యంలో వెజిటెబుల్, ఫ్రూట్ ఫెస్ట్‌ని ఘనంగా నిర్వమించారు. ఈ కార్యక్రమానికి శ్రీలక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. వివిధ రకాల పండ్లు, కూరగాయలు, ఆకుకూరలతో చిన్నారులు చేసిన నృత్యరూపకాలు ఎంతో ఆకట్టుకున్నాయి. పండ్లు, కూరగాయల వల్ల కలిగే ప్రయోజనాల గురించి చిన్నాలు వివరించారు.



కూరగాయలు, పండ్ల వేషధారణలతో చిన్నారులు

7న కాకతీయ స్టూడెంట్ వెల్ఫేర్ సొసైటీ స్కాలర్‌షిప్పుల పంపిణీ

ప్రజాశక్తి-గుంటూరు

ప్రభుత్వ సహాయం పొందన పేద, ప్రతిభ కలిగిన అన్ని సామాజిక తరగతులకు చెందిన ఉన్నత విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు ఈనెల 7న డాక్టర్ కెఎల్‌పి స్కూల్ ఆడిటోరియంలో స్కాలర్‌షిప్పులు అందచేస్తున్నట్లు శ్రీ కాకతీయ స్టూడెంట్ వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ బసవపున్నయ్య, నామినేని కోటేశ్వరరావు, వడ్లమూడి కె.వేణుగోపాల్, తెలిపారు. శుక్రవారం పాఠశాలలో విలేకరుల సమావేశంలో వారు స్కాలర్‌షిప్పుల వివరాలు వెల్లడించారు. ఈ ఏడాది 300 మందికి రూ.50 లక్షలు స్కాలర్‌షిప్పులు అందచేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మాజీ ఎలక్షన్ కమిషనర్ నిమ్మగడ్డ రమేష్‌కుమార్ పాల్గొంటారన్నారు. గత 20 సంవత్సరాల నుండి క్రమం తప్పకుండా దాతల సహకారంతో స్కాలర్‌షిప్పులు ఇస్తున్నట్లు చెప్పారు.




తాడేపల్లిలో లీలా సుందరయ్య కళావేదిక వద్ద

కరాటే స్కూల్ ప్రారంభం

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లి పట్టణంలోని సుందరయ్యానగర్ లీలా సుందరయ్య కళా వేదిక వద్ద శుక్రవారం కరాటే స్కూల్‌ను ప్రారంభించారు. మంగళ, గురు, శని వారాల్లో మూడు రోజుల పాటు శిక్షణ ఇవ్వనున్నట్లు కరాటే మాస్టర్ విజయ కుమార్ తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ముఖ్యంగా విద్యార్థినులు తమ ఆత్మరక్షణ కోసం కరాటే లాంటి విద్యలను నేర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య, ప్రజాశక్తి బుక్‌హౌస్ ఎడిటర్ ఎస్.వెంకట్రావు, డి.రామారావు, కె.ప్రభాకరరావు, కొండబాబు పాల్గొన్నారు.



పింఛన్లు అందచేస్తున్న ప్రజా ప్రతినిధులు

4833 మందికి సామాజిక పింఛన్లు

ప్రజాశక్తి-గుంటూరు

వైఎస్ఆర్ పింఛన్ కానుక సంబరాలు శుక్రవారం గుంటూరు రూరల్ మండలం, తురకపాలెంలోని డబ్బూరి కళ్యాణ మండపంలో నిర్వహించారు. ప్రత్తిపాడు నియోజక వర్గ వైసిపి సమన్వయకర్త బాలసాని కిరణ్‌కుమార్, మండల అధ్యక్షులు ఇంటూరి పద్మావతి అంజిరెడ్డి, జెడ్పీటిసి తుమ్మల సుబ్బారావు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పెంపుదల చేసిన పింఛన్లు లబ్దిదారులకు పంపిణీ చేశారు. మండలంలో 4756 మందికి పెంచిన పింఛన్లు, 77 మందికి కొత్త పింఛన్లు మంజూరు చేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి ఎల్.వజ్రశ్రీ, ఎంపిడిఓ ఎస్.ఆదినారాయణ, ఇఓ పిఆర్ అండ్ ఆర్‌డి కె.శ్రీనివాసరావు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.